SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుక.. మన పత్రిక
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఫోన్ నెం : 99483 13985/ 89789 80131

సంపుటి: 19 | సంచిక: 97 | ఎడిటర్ : విక్రం కుమార్ | గురువారం 29 జనవరి 2026 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 14 | వెల:రూ.10 |

# క్లీన్ స్వీప్ లక్ష్యం

## మున్సిపల్ ఎన్నికల్లోనూ సత్తా చాటుతాం



పార్టీ పనితీరు, గెలుపు అవకాశాలు లక్ష్యంగా ఎంపిక

పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ ఆధ్వర్యంలో అభ్యర్థుల ఎంపిక

- మున్సిపల్ ఎన్నికలను కాంగ్రెస్ సీరియస్‌గానే తీసుకుంది
- సీఎం లేనప్పుడు మంత్రులు తనను కలవడంలో తప్పులేదు
- అసత్య కథనాలు రాయడం సరికాదు
- మీడియాతో డిప్యూటీ సీఎం భట్టి

"ప్రజాభవన్ లో మంత్రుల భేటీపై కొందరు పిచ్చి రాతలు రాస్తున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఫైర్ అయ్యా రు. సీఎం రేవంత్ దేశంలో లేనందున మున్సిపల్ ఎన్నికలపై తనకు కొన్ని సూచనలు చేశారని తెలిపారు. మంత్రులు వారి సమస్యలు తెలియజేశారని ఆ విషయాలను ముఖ్యమంత్రికి వివరించానని చెప్పారు. మంత్రులు డిప్యూటీ సీఎంను కలవకపోతే రాసే వారితో చూపించే వారితో కలుస్తారా? అని ప్రశ్నించారు. తమ క్యాబినెట్ ఉమ్మడి కుటుంబంలా పనిచేస్తోందని, అభివృద్ధి, సంక్షేమం రాష్ట్ర భవిష్యత్తు తమ అందరి ఆలోచన లక్ష్యం అని స్పష్టం చేశారు."

**ఖమ్మం, జనవరి 28:** మున్సిపల్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ తన సత్తా చాటుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ధీమా వ్యక్తం చేశారు. అభ్యర్థుల ఎంపిక కేవలం ఒకరిద్దరి నిర్ణయంగా కాకుండా అత్యంత పారదర్శకంగా, సమిష్టిగా జరగాలని ఆయన స్పష్టం చేశారు. ఖమ్మంలో మీడియాతో మాట్లాడిన భట్టి విక్రమార్క మాట్లాడుతూ, ఆయా మున్సిపాలిటీల బాధ్యతలు చూస్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు కలిసి చర్చించి ఏకాభిప్రాయంతో అభ్యర్థులను ఖరారు చేయాలని సూచించారు. మున్సిపల్ ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ అత్యంత సీరియస్‌గా తీసుకుందని, పార్టీ నేతలంతా సమన్వయంతో ముందుకు సాగాలని అన్నారు. అభ్యర్థుల ఎంపికలో అందరినీ కలుపుకుని పోవడం వల్ల పార్టీలో అంతర్గత విభేదాలు రాకుండా ఉంటాయని, ఇది ఎన్నికల్లో గెలుపు అవకాశాలను మరింత మెరుగుపరుస్తుందని భట్టి విక్రమార్క తెలిపారు.

మిగతా 2 లో



# వికసిత్ భారత్ వైపు..

- పవర్ టెక్నాలజీ హబ్‌గా మారుతున్న భారత్
- 11 ఏళ్లలో ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి
- గ్రీన్ ఎనర్జీ రంగంలో పవర్ హౌస్‌గా భారత్
- పార్లమెంటు ఉభయ సభలో రాష్ట్రపతి ప్రసంగం

4



## రాష్ట్రంలో సమీకృత రిజిస్ట్రార్ కార్యాలయాలు

2

### పటాన్‌చెరులో మంత్రులశంకుస్థాపన

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం కర్దనూరులో నూతనంగా నిర్మించనున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవన నిర్మాణ పనులకు మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వివేక్ వెంకట స్వామి శంకుస్థాపన చేశారు.



## సరికొత్త ఆధార్ యాప్

సరళంగా, సురక్షితంగా ఉండేలా చర్యలు

.. వివరాలు 4లో



## బోధనలో నాణ్యత పెరగాలి

- ప్రతి విద్యాసంస్థలో మెరుగైన బోధన
- విద్యాశాఖపై ఉన్నతాధికారులతో సీఎస్ సమీక్ష

2



## వెండి.. 4 లక్షలు

పట్టపగ్గాలు లేని బంగారం, వెండి ధరలు

ఇన్వెస్టర్ల పెట్టుబడులతో ధరల ర్యాలీ

ప్రజలు బంగారం ధరలకే అల్లాడిపోతుంటే వెండి కూడా ఇలా పెరిగి వారికీ నిద్ర లేకుండా చేస్తున్నది. నేడు ఒక్కసారిగా రూ.13,000 పెరిగి తొలిసారి రూ. 4 లక్షల వరకు చేరుకుంది.

.. వివరాలు 4లో

## దానంకు బిగ్ షాక్

- ఫిరాయింపు కేసులో స్పీకర్‌నోటీసులు
- పిటిషన్ వేసిన ఎమ్మెల్యేకు కూడా..
- 30న ఉదయం స్పీకర్ కార్యాలయంలో హాజరు కావాలని ఆదేశం
- సుప్రీం ఆదేశాలతో అనర్హతపై స్పీకర్ విచారణ

2



బీఆర్ఎస్‌కు రాజీనామా **చేయలేదు**

స్పీకర్‌కు వివరించిన దానం



## ఉపాధి హామీ చట్టంపై కాంగ్రెస్ యుద్ధభేరి

కొత్త చట్టం వెనక్కి తీసుకునే వరకూ ఉద్యమం: మీనాక్షి నటరాజన్

3

## అట్టహాసంగా సారక్క ఆగమనం

• పూజారుల నృత్యాలు, పూనకాలతో దద్దరిల్లిన మేడారం



మేడారం గద్దెపైకి సారక్క చేరుకుంది. గిరిజన ఆచారాల సాక్షిగా, లక్షలాది భక్తుల కోలాహలం మధ్య సమ్మక్క కూతురు గద్దెను చేరింది. కన్నెపల్లి గ్రామం నుండి డప్పుల దరువులు, పూజారుల నృత్యాలు, భక్తుల పూనకాల మధ్య గద్దెలపై కొలువుదీరింది.



# మహా విషాదం

## కుప్పకూలిన డిప్యూటీ సీఎం విమానం

## అజిత్‌పవార్‌తో పాటు ఐదుగురు దుర్మరణం

మహారాష్ట్ర రాజకీయాల్లో ఓ షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. డిప్యూటీ సీఎం అజిత్ పవార్(66) ప్రయాణిస్తున్న విమానం క్రాష్ అయింది. ముంబై నుంచి బారామతి వెళ్తున్న ఈ ప్రైవేట్ ఎయిర్‌క్రాఫ్ట్ బుధవారం ఉదయం 8:45 గంటల సమయంలో ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేస్తున్న సమయంలో కూలిపోగా.. వెంటనే భారీ మంటలు చెలరేగి కాలి బూడిదైంది. ఈ ఘటనలో ఆయనతోపాటు విమానంలో ఉన్న డిప్యూటీ సీఎంతో పాటు మరో నలుగురు కూడా ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన యావత్తు దేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. అజిత్ పవార్ మరణవార్త తెలుసుకున్న ఆయన కుటుంబ సభ్యులు ఢిల్లీ నుంచి బారామతికి బయలు దేరారు. అజిత్ పవార్ మృతిపట్ల ప్రధాని, మోదీ, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్, ఇతర రాష్ట్రాల సీఎంలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.



- ఎమర్జెన్సీ ల్యాండింగ్ సమయంలో ప్రమాదం
- రాయిని ఢీకొట్టి రెండు ముక్కలైన విమానం
- తోక భాగం మినహా విమానం దగ్ధం
- మహారాష్ట్రలో ఘోర విషాదం

4



# ఫిబ్రవరి 3 నుంచి సీఎం ఎన్నికల ప్రచారం

**హైదరాబాద్,జనవరి 28:** తెలంగాణలో మున్సిపల్ ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చేసింది. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారం కోసం ఫిబ్రవరి 3 నుంచి రాష్ట్రంలో పర్యటించనున్నారు. ప్రస్తుతం అమెరికాలో ఉన్న ఆయన.. నెలాఖరుకు స్వదేశానికి తిరిగి వస్తారు. ఫిబ్రవరి 3న నల్గొండ జిల్లా మిర్యాల గూడ, 4న కరీంనగర్ జిల్లా జగిత్యాల, 5న రంగారెడ్డి జిల్లా చేవెళ్ల, 6న భూపాలపల్లి, 7న మెదక్, 8న నిజామాబాద్‌లో సీఎం రేవంత్ పర్యటిస్తారు. కాగా, మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా తొలి రోజు 890 మంది అభ్యర్థుల నుంచి 902 నామినేషన్లు దాఖలయ్యాయి. వీరిలో 382 మంది కాంగ్రెస్ అభ్యర్థులు, 258 మంది బీఆర్ఎస్ అభ్యర్థులు, 169 మంది భాజపా అభ్యర్థులు ఉన్నారు.

# కేబుల్ ఛానెల్స్, చిన్న పత్రికలకు న్యాయం చేయాలి

**ఐఅండ్‌పీఆర్ కమిషనర్‌కు వినతిపత్రం ఇచ్చిన టీయూడబ్ల్యూజే నేతలు**

**హైదరాబాద్, జనవరి 28:** జర్నలిస్టులకు అక్రెడిటేషన్లు జారీ చేసే జీ.ఓ.252లో ఇంకా పలు సవరణలు చేయాలని కోరుతూ టీయూడబ్ల్యూజే (ఎఉ143) సంఘం నాయకులు ఐ అండ్ పీఆర్ కమిషనర్ సి.హెచ్.ప్రియాంకను కలిసి వినతిపత్రం సమర్పించారు. సచివాలయంలో సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో జరిగిన సమావేశంలో సూచించిన అంశాలను సవరించిన జీ.ఓ.109లో చేర్చాలని వారు కోరారు. గతంలో జీఓ 239 ప్రకారం కేబుల్ ఛానెల్స్‌కు హైదరాబాద్ ఐ అండ్ పీఆర్ కేంద్రంలో 12 అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చారని, అవి కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే కేబుల్ ఛానల్ ప్రసారాలు జరిగే ప్రతి జిల్లా కేంద్రంలో 4 అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మధ్యతరహా, చిన్న పత్రికలకు నియోజకవర్గానికి ఒక అక్రెడిటేషన్ కార్డు ఇవ్వాలన్న నిబంధనను కొత్త జీ.ఓలో తొలగించడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ, దాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఫ్రీలాన్స్ జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డు జారీకి 15 ఏళ్ల అనుభవం నిబంధనను 10 ఏళ్లకు తగ్గించాలని కూడా వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెంజు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.రమణ కుమార్, టీయూడబ్ల్యూజే కోశాధికారి పి.యోగానంద్, రాష్ట్ర సహాయ కార్యదర్శి యార నవీన్ కుమార్, హైదరాబాద్ నగర ప్రధాన కార్యదర్శి సోమేశ్వర్, కోశాధికారి బాపు రావులు పాల్గొన్నారు.

# రోడ్డుపై స్కూల్ బస్ బోల్తా,



**చేవెళ్ల, జనవరి 28 :** రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని మృగావాన్ని పార్కు వద్ద హైదరాబాద్- బీజాపూర్ రహదారిపై ఈ ఘటన చోటు చేసుకుంది. బండ్లగూడ జాగర్ లోని హైదరాబాద్ ఎక్సెలెన్స్ స్కూల్ కు చెందిన బస్సు విద్యార్థులతో హైదరాబాద్ నుంచి మొయినాబాద్ కు బయలుదేరింది . హైదరాబాద్- బీజాపూర్ రహదారిపై వెళ్తుండగా మృగావాన్ని పార్కు వద్ద ముందున్న వాహనాన్ని తప్పించే ప్రయత్నంలో బస్సు ప్రమాదానికి గురైంది ఈ ప్రమాదంలో పలువురు విద్యార్థులు గాయపడ్డారు వారిని ఆసుపత్రికి తరలించారు.

# నేడు మేడారంకు కేంద్ర గిరిజన శాఖ మంత్రి జుయల్ ఓరం

**రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి అడ్లూరి విజ్ఞప్తి మేరకు రాక**



**హైదరాబాద్, జనవరి 28:** ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా ప్రసిద్ధి గాంచిన సమ్మక్క సారలక్క జాతరకు గురువారం కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి జుయల్ ఓరం గారు పాల్గొని పూజలు నిర్వహించనున్నారు. ఇటీవల హైదరాబాద్ లోని కన్హా శాంతి వనంలో జరిగిన గిరిజన గ్రామీణ వైద్య సహకారుల సదస్సులో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కేంద్ర మంత్రిని కలిసి సమ్మక్క సారలక్క జాతర ఆహ్వాన పత్రికను రాష్ట్ర ప్రభుత్వం తరపున అందించారు. అలాగే, ఈ జాతర ప్రత్యేకతను వివరించడంతో పాటు జాతర ప్రాశస్త్యతను చెప్పడంతో కేంద్ర మంత్రి తప్పకుండ జాతరలో పాల్గొంటానని హామీ ఇచ్చారు. ఇందులో భాగంగానే కేంద్ర మంత్రి ఈ జాతరకు హాజరవుతున్నారు. హెలిప్యాడ్ ద్వారా ఉదయం మేడారం కు కేంద్ర మంత్రి చేరుకుంటారు. అక్కడ మంత్రి అడ్లూరి, కేంద్ర మంత్రిని ఆహ్వానం పలికి కేంద్ర మంత్రిని వెంటబెట్టుకొని సమ్మక్క సారలక్క దేవస్థానాన్ని చేరుకొని ప్రత్యేక పూజలు చేయనున్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లోనూ సత్తా చాటుతాం

మొదటి పేజీ తరువాయి

ముఖ్యంగా క్షేత్రస్థాయిలో ప్రజాదరణ ఉన్న, గెలిచే సామర్థ్యం కలిగిన అభ్యర్థులకే టికెట్లు కేటాయించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను నమ్మిన వారు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లగల నాయకులపై దృష్టి సారించాలని అన్నారు. ఇప్పటికే అమలు చేస్తున్న 'ఆరు గ్యారెంటీలు'తో పాటు ఇతర అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి మద్దతు కూడగట్టే నాయకుల ఎంపిక కీలకమని పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ ప్రకారం నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైన నేపథ్యంలో అభ్యర్థుల ఖరారు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 11న జరగనున్న పోలింగ్‌లో కాంగ్రెస్ అభ్యర్థులు మెజారిటీ స్థానాల్లో విజయం సాధించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఫిబ్రవరి 13న వెలువడే ఫలితాల్లో పార్టీ జెండా ఎగిరేలా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ బాధ్యులు సమష్టిగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.



ప్రభుత్వ విజయాలను ఆయుధంగా మలచుకుని మున్సిపల్ ఎన్నికల్లో క్లీన్‌స్వీప్ చేయడమే లక్ష్యంగా పనిచేయాలని పార్టీ శ్రేణులను ఆయన ఉత్సాహపరిచారు. నగరాల్లో మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేస్తామని, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో పొత్తుల అంశంపై పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ నిర్ణయం తీసుకుంటారని భట్టి విక్రమార్క చెప్పారు. తమ క్యాబినెట్ ఉమ్మడి కుటుంబంలా పనిచేస్తోందని, రాష్ట్ర భవిష్యత్తే తమ అందరి లక్ష్యమని స్పష్టం చేశారు. 'ప్యూర్, క్యూర్, రేర్' సమగ్ర విధానంతో తెలంగాణ అభివృద్ధి కోసం 2047 విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేసినట్లు తెలిపారు. ప్రజాభవన్‌లో మంత్రుల భేటీపై వస్తున్న అసత్య కథనాలపై ఆయన స్పందిస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలో లేని సమయంలో మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన అంశాలపై మంత్రులు తనను కలవడంలో తప్పేమీ లేదన్నారు. మంత్రులు తెలియజేసిన సమస్యలను ముఖ్యమంత్రికి వివరించినట్లు చెప్పారు. డిప్యూటీ సీఎంను మంత్రులు కలవకపోతే ఇంకెవరిని కలుస్తారని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం, రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని సమిష్టిగా పనిచేస్తోందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

# దానం నాగేందర్‌కు బిగ్ షాక్

**ఫిరాయింపు కేసులో స్పీకర్ నోటీసులు**

**పిటిషన్ వేసిన ఎమ్మెల్యేకు కూడా..**

**హైదరాబాద్,జనవరి28:** తెలంగాణ రాజకీయాల్లో ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల అంశంపై సుప్రీంకోర్టు సీరియస్ కావడంతో.. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వేగం పెంచారు. ఇందుకు సంబంధించి తాజాగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు స్పీకర్ నోటీసులు జారీ చేశారు. ప్రస్తుతం ఈ విషయం రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ నెల 30వ తేదీన ఉదయం స్పీకర్ కార్యాలయంలో హాజరు కావాలని దానం నాగేందర్‌ను ఆదేశించారు. అదేవిధంగా ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి కూడా నోటీసులు అందాయి. ఇందులో భాగంగా ఉదయం 10:30 గంటలకు బీఆర్ఎస్ ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ జరగనుండగా.. మధ్యాహ్నం 12:00 గంటలకు బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ జరగనుంది. ఎమ్మెల్యేల అనర్హత అంశంలో జాప్యం జరుగుతోందని భావించిన సుప్రీంకోర్టు ఈ నెల 19న స్పీకర్‌కు కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేసింది. చర్యలు తీసుకోకపోతే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించిన నేపథ్యంలో, స్పీకర్ పెండింగ్‌లో ఉన్న ముగ్గురు ఎమ్మెల్యేలుదానం నాగేందర్, కడియం శ్రీహరి, డాక్టర్ సంజయ్ అంశాన్ని పరిశీలిస్తున్నారు. ఇప్పటికే అరికపూడి గాంధీ సహా మరో ఏడుగురికి 'క్లీన్ చిట్' లభించిన సంగతి తెలిసిందే. అయితే మిగిలిన ఎమ్మెల్యేలతో పోలిస్తే దానం నాగేందర్ కేసు భిన్నమైనది. ఆయన బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉంటూనే 2024 పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ బి-ఫామ్‌పై ఎంపీగా పోటీ చేశారు. ఇది స్పష్టమైన ఫిరాయింపు కిందకు వస్తుందని.. అందుకే ఆయనపై అనర్హత వేటు పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని సమాచారం. ఒకవేళ స్పీకర్ అనర్హత వేటు వేస్తే, దానం తన ఎమ్మెల్యే పదవిని కోల్పోతారు. మరోవైపు స్పీకర్ నిర్ణయం తీసుకోకముందే.. దానం నాగేందర్ తన పదవికి రాజీనామా చేసి ఉప ఎన్నికలకు వెళ్తారనే ప్రచారం కూడా గట్టిగా సాగుతోంది. మొత్తానికి 30వ తేదీన జరిగే విచారణ తెలంగాణ రాజకీయాల్లో పెను మార్పులకు దారితీసేలా కనిపిస్తోంది.

## బీఆర్ఎస్‌కు రాజీనామా చేయలేదు

**హైదరాబాద్, జనవరి 28 :** తెలంగాణలో బీఆర్ఎస్ ఫిరాయింపు ఎమ్మెల్యే వ్యవహారంలో కొత్త పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై బీఆర్ఎస్ దాఖలు చేసిన అనర్హత పిటిషన్‌పై, ఆయన స్పీకర్ కు వినతిపత్రం అందజేశారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడ్డారన్న ఆరోపణలను దానం నాగేందర్ ఘాటుగా ఖండిస్తూ, ఆ పిటిషన్‌ను కొట్టి వేయాలని స్పీకర్‌ను కోరారు. అఫిడవిట్‌లో దానం నాగేందర్ తాను బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయలేదని, అలాగే పార్టీ తనను సస్పెండ్ చేసినట్లు సమాచారమూ అధికారికంగా తనకు అందలేదని స్పష్టం చేశారు. మార్చి 2024లో జరిగిన కాంగ్రెస్ సమావేశానికి హాజరైన విషయాన్ని అంగీకరించినప్పటికీ, అది పూర్తిగా వ్యక్తిగత హోదాలో జరిగినదేనని చెప్పారు. ఒక పార్టీ సమావేశానికి వ్యక్తిగతంగా హాజరవడమే ఫిరాయింపుగా పరిగణించడాన్ని ఆయన తప్పుబట్టారు. మీడియా కథనాల ఆధారంగా తాను పార్టీ మారినట్లు బీఆర్ఎస్ భావించడం అనుచితమని, ఆ నిర్ధారణకు చట్టపరమైన ఆధారాలు లేవని చెప్పారు. అనర్హత పిటిషన్ రాజకీయ ప్రయోజనాల కోసం దాఖలు చేయబడిందని వాదించిన దానం నాగేందర్, పిటిషన్‌లో బలం లేదని, అందువల్ల దానిని కొట్టి వేయాలని స్పీకర్ కోర్టును కోరుతూ తన అఫిడవిట్‌ను ముగించారు.

# బోధనలో నాణ్యత పెరగాలి

**విద్యాశాఖపై ఉన్నతాధికారులతో సీఎస్ సమీక్ష**

హైదరాబాద్, జనవరి 28: ప్రభుత్వ పాఠశాలలు, విద్యా సంస్థలలో బోధనలో నాణ్యత ప్రమాణాలు మరింతగా పెంచాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, విశ్వ విద్యాలయాల స్థాయి వరకు ప్రతి విద్యా సంస్థలోను మెరుగైన బోధన సాగాలని, విద్యా బోధనలలో నాణ్యత ప్రమాణాలు పెంచే దిశగా కార్యాచరణ రూపొందించుకోవాలని సీఎస్ ఆదేశించారు. గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు విద్యాశాఖపై సంబంధిత ఉన్నతాధికారులతో బుధవారం డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాఠశాల విద్య, ఉన్నత విద్య, డిజిటల్ విద్య, ఇంటర్మీడియట్, డిగ్రీ కాలేజీల్లో పనితీరు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణం, తదితర అంశాలపై సమీక్ష చేశారు. ఉన్నత విద్యా సంస్థలు, కళాశాలలో, విశ్వవిద్యాలయాలలో బోధన చేసి రిటైర్డ్ అయిన మంచి అనుభవం కలిగిన ప్రొపెసర్స్, లెక్చరర్స్, టీచర్స్‌తో



విద్యార్థులకు తరుచుగా మూఖాముఖి కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు బోధన చేయిస్తే విద్యార్థులలో సృజనాత్మకత, మోటివేషన్, మంచి ఆలోచనలు పెరిగే అవకాశం ఉంటుందని అన్నారు. తద్వారా విద్యార్థుల భవిష్యత్ కు సంబంధించి ప్రణాళికలు ఏర్పరచుకొనే అవకాశం ఉంటుందని అన్నారు. అదే విధంగా కేజీబీవీ, వివిధ సంక్షేమ వసతి గృహాలలో ఒక వసతి గృహాన్ని ఎంపిక చేసుకొని అందులో సోలార్ మోడల్ తరహా కిచెన్, స్టోరేజ్ రూమ్స్, మౌలిక వసతులు, త్రాగునీరు, టాయిలెట్స్, విద్యుత్, ఇంటర్నెట్ అన్ని సదుపాయాలు ఏర్పాటు చేసి దానిని ఒక మోడల్ హాస్టల్ గా రూపొందించాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. దానిని ఆదర్శంగా తీసుకోని భవిష్యత్‌లో మిగితా వసతి గృహాలలో కూడా ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. కళాశాలల స్థాయిలో కెరీర్ గైడెన్స్ తరగతులు నిర్వహించాలని, ః.ఇట కోర్స్ పూర్తి చేసిన విద్యార్థులతో ఇంటర్న్‌షిప్ కార్యక్రమం క్రింద ప్రభుత్వ పాఠశాలలో బోధన చేయించాలని, విద్యార్థులలో ఆసక్తి, నైపుణ్యాలు పెంచే విధంగా అనుభవం కలిగిన రిటైర్డ్ ఉపాధ్యాయులు, మార్గదర్శకులతో తరగతులు నిర్వహిస్తే విద్యార్థులకు మంచి ప్రయోజనం కలుగుతుందని అన్నారు. సమావేశంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా, ఉన్నత విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య, ఐటి ప్రత్యేక కార్యదర్శి భవేష్ మిశ్రా, పాఠశాల విద్యా సంచాలకులు నవీన్ నికోలస్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో సమీకృత రిజిస్ట్రార్ కార్యాలయాలు

**పటాన్‌చెరులో మంత్రుల శంకుస్థాపన**

**సంగారెడ్డి, జనవరి 28:** సంగారెడ్డి జిల్లా పఠాన్‌చెరు మండలం కర్దనూరులో నూతనంగా నిర్మించనున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవన నిర్మాణ పనులకు మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వివేక్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. భూమి సంబంధిత సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ధరణి వ్యవస్థను మార్చి.. భూ భారతి వ్యవస్థను తీసుకొచ్చామని.. సామాన్య ప్రజలకు ఒక చుట్టం లాంటిదిగా భూ భారతిని అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ విభాగంలో కోట్లాది రూపాయలు ఫీజులు చెల్లించే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేసేందుకు ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలను నిర్మిస్తున్నామని వివరించారు. అంతేకాకుండా ఔటర్ రింగ్ రోడ్ పరిధిలో 11 ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలను నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. పటాన్‌చెరు ప్రాంతంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం కోసం 3 ఎకరాల భూమిని కేటాయించినట్లు తెలిపారు. ప్రభుత్వానికి అదనపు భారం పడకుండా సీఎస్ఆర్ ఫండ్ ద్వారా ఈ నిర్మాణాన్ని చేపట్టినట్లు చెప్పారు. నిర్మాణ పనులను రాజ్ పుష్ప సంస్థకు అప్పగించినట్లు వివరించారు. రాబోయే 6 నెలల్లో 25 వేల చదరపు అడుగుల విస్తీర్ణంతో అన్ని సౌకర్యాలతో ఈ భవనాన్ని నిర్మించనున్నట్లు మంత్రి



తెలిపారు. పెద్దపల్లిలో రాజ్‌పుష్ప సంస్థ.. భవన నిర్మాణాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ భవనాల మెయింటెనెన్స్‌ను ఐదేళ్ల పాటు సంబంధిత సంస్థలకే అప్పగించినట్లు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 11 ఏజెన్సీలను ఎంపిక చేసి ఈ ప్రాజెక్టులను ముందుకు తీసుకువెళ్తున్నట్లు వెల్లడించారు. ఇక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ÷వ్ స్టార్ సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. మ్యారేజ్ హాల్స్, చంటి పిల్లల కోసం ప్రత్యేక సౌకర్యాలు ఉండనున్నాయని చెప్పారు. భవిష్యత్తులో ఎలాంటి వివాదాలు లేకుండా భూధార్ వ్యవస్థను తీసుకువస్తున్నట్లు వెల్లడించారు. ఒకే ఎ÷-లాట్‌ఫాం ద్వారా భూమి సరిహద్దులు, వివరాలు అందుబాటులో ఉండనున్నాయని అన్నారు. నిషేధిత భూముల విషయంలో అనేక వివాదాలు ఉన్నాయని, ఈ సమస్యల పరిష్కారానికి రెండు నెలల్లో కొత్త యాప్‌ను తీసుకువస్తున్నట్లు తెలిపారు. భూధార్ కార్డు.. భూమి సంబంధిత అన్ని సమస్యలకు సంపూర్ణ పరిష్కారం అని, దీని ద్వారా భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు ఉండవని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, కార్పొరేషన్ చైర్మన్లు నిర్మలా జగ్గారెడ్డి, ఫహీంలు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్టంపై కాంగ్రెస్ యుద్ధభేరి

- కొత్త చట్టం వెనక్కి తీసుకునే వరకూ ఉద్యమం
- కాంగ్రెస్ తెలంగాణ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ స్పష్టం



**మానకొండూర్, జనవరి 28 :** పంజాబ్‌లో రైతు వ్యతిరేక చట్టాలను ఎలా అయితే కాంగ్రెస్ పార్టీ ఎదుర్కొందో, అదే తరహాలో ఉపాధి హామీ పథకానికి సంబంధించిన కొత్త చట్టాన్ని వెనక్కి తీసుకునే వరకూ ఉద్యమిస్తామని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ స్పష్టం చేశారు. బుధవారం కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం ముంజంపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీ కార్మికుల హక్కులను కాలరాస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ అధినేతల మార్గదర్శకత్వంలో దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ ఉద్యమంలో కార్మికులు, ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. యూపీఏ ప్రభుత్వ హయాంలో సోనియా గాంధీ, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ నేతృత్వంలో ఉపాధి హామీ చట్టం తీసుకువచ్చి కార్మికులకు హక్కులు కల్పించామని ఆమె గుర్తు చేశారు. రైతులకు కనీస మద్దతు ధర మాదిరిగానే ఉపాధి కార్మికులకు పనిదినాలు కల్పించిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందన్నారు. పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ పేరు మార్చడమే కాకుండా ఉపాధి హామీ పథక నిధులపై కేంద్ర ప్రభుత్వం కోతలు పెడుతోందని విమర్శించారు. రూ.100 ఖర్చు చేస్తే కేంద్రం రూ.60 మాత్రమే ఇస్తూ, మిగతా రూ.40 రాష్ట్రాలే భరించాలని ఆంక్షలు విధించడం అన్యాయమని అన్నారు. మోడీ ప్రభుత్వం ధనవంతులను మరింత ధనవంతులుగా చేస్తోందని, అంబానీ, అదానీల కోసం పనిచేస్తోందని విమర్శించారు. బీదలను మరింత బీదలుగా మార్చే విధానాలు అవలంబిస్తోందన్నారు. ఉపాధి హామీ పథకంలో మార్పులు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో తీర్మానం చేయడం విజయమని గుర్తు చేశారు. గ్రామ స్వరాజ్యానికి తూట్లు పొడిచేలా కేంద్రం వ్యవహరిస్తోందని, పల్లెల్లో పనులు లేకుండా చేస్తే ఎలా అని ప్రశ్నించారు. క్రూడాయిల్ ధరలు భారీగా తగ్గినా పెట్రోల్ ధరలు తగ్గించకుండా ప్రజలపై భారం మోపుతూ కేంద్రం రూ.90 లక్షల కోట్లకు పైగా లాభాలు ఆర్జించిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీదల ప్రభుత్వమని, బీజేపీ డబ్బున్నవారి ప్రభుత్వమని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ కూడా బీజేపీకి తోడైందని, ఇద్దరూ తోడు దొంగలని విమర్శించారు. మోడీకి మంచి బుద్ధి ఇవ్వాలని సమ్మక్కఉసారలమ్మ వద్ద మొక్కులు చెల్లించాలని ప్రజలను కోరారు. టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ పీసీసీ అధ్యక్షుడు, మాజీ రాజ్యసభ సభ్యుడు హనుమంతరావు, ఓబీసీ రాష్ట్ర చైర్మన్ జూలూరి ధనలక్ష్మి, రాష్ట్ర మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ కుమార్, మాజీ ఎమ్మెల్యే కోడూరి సత్యనారాయణ గౌడ్ తదితర ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జాతర ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలి

- ఆదివాసులు అస్తిత్వం దెబ్బతినకుండా మార్పులు
- భక్తులకు వసతి కల్పించేలా జాతరకు భారీగా ఏర్పాట్లు
- పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క



**ములుగు, జనవరి 28:** సమక్క సారలమ్మ జాతర ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలని రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క) అన్నారు. మేడారం సమ్మక్క సారలమ్మ జాతర వద్ద ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ లో బుధవారం జాతరను ప్రెస్ కవరేజ్ చేస్తున్న వివిధ మీడియా సంస్థలకు చెందిన జర్నలిస్టులకు, మీడియా ప్రతినిధులకు మంత్రి సీతక్క టీ షర్ట్ లను పంపిణీ చేశారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ, కోట్లాది మంది భక్తుల కొంగు బంగారంమైన సమక్క సారలమ్మ జాతర కు భక్తుల రాక విపరీతంగా పెరిగిపోయిందని అన్నారు. ములుగు జిల్లాలో నిర్వహించే జాతరలో ప్రస్తుత సంవత్సరం అనేక మార్పులు చేసినప్పటికీ ఎక్కడ కూడా ఆదివాసుల అస్థిత్వం, ఆత్మగౌరవం, పూజ విధానం లో మార్పు లేకుండా ఏర్పాట్లు చేశామని అన్నారు. జాతరకు పెద్ద ఎత్తున వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా రోడ్డు విస్తరణ, మెరుగైన పారిశుధ్య చర్యలు, విద్యుత్ దీపాలంకరణ, క్యూ లైన్ సౌకర్యాలు మెరుగయ్యాయని అన్నారు. సమ్మక్క సారలమ్మ జాతర తీసుకొచ్చే విధానం పూజ వ్యవహారాలలో ఎటువంటి మార్పు రాలేదని అన్నారు. 4 రోజులు జరిగే సమక్క సారలమ్మ జాతరకు ప్రస్తుత సంవత్సరం 40 రోజుల సరిపడా ఏర్పాట్లు చేశామని అన్నారు. భక్తులకు అవసరమైన టాయిలెట్స్, త్రాగు నీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణకు అదనపు కార్మికులను ముందుగానే జాతర స్థలం వద్ద సిద్ధం చేశామని అన్నారు. సమక్క సారలమ్మ జాతరకు ఇప్పటి వరకు 20 లక్షల భక్తులు వచ్చారని అంచనా వేశామని అన్నారు. మక్క సారలమ్మ జాతర కవర్ చేసే అదృష్టం పాత్రికేయులకు కలిగిందని, జాతర యొక్క ఔన్నత్యం గొప్పతనాన్ని బయట ప్రపంచానికి మీడియా చాటి చెప్పాలని మంత్రి తెలిపారు. రాబోయే సమ్మక్క సారలమ్మ జాతర సమయానికి మీడియా కు సైతం పెద్ద హాల్, మెరుగైన వసతులు కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ అదనపు సంచాలకులు డిఎస్ జగన్, ఉప సంచాలకులు వెంకటేశ్వర్లు, వెంకట సురేష్ సంబంధించిన పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# వనదేవతల చెంతకు మంత్రి పొంగులేటి



**మేడారం, జనవరి 29:** రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బుధవారం రాత్రి కుటుంబ సమేతంగా మేడారం సమ్మక్క-సారలమ్మ అమ్మవార్లను దర్శించుకున్నారు. జాతర ప్రారంభమైన తొలిరోజే ఆయన వనదేవతల చెంతకు చేరుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ప్రత్యేక ప్రార్థనలు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి ఆలయ పూజారులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, ప్రత్యేకించి తాగునీరు, పారిశుధ్యం, రవాణా సౌకర్యాలపై నిరంతరం నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు. జాతర విజయవంతం కావడానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని ఆయన ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

# అదుపుతప్పి మెట్రో పిల్లర్‌ను ఢీకొన్న కారు

### ఇద్దరు ఇంజనీరింగ్ విద్యార్థుల మృతి

**హైదరాబాద్,జనవరి28:** హైదరాబాద్ శివారులోని మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఇంజినీరింగ్ విద్యార్థులు ప్రయాణిస్తున్న ఓ వాహనం అదుపుతప్పి మెట్రో పిల్లర్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ఇద్దరు విద్యార్థులు అక్కడికక్కడే మృతిచెందగా.. మరో ముగ్గురికి గాయాలయ్యారు. ఆ ముగ్గురు విద్యార్థుల పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం. ఈ ఘటనపై స్థానికులు మేడిపల్లి పోలీసులకు సమాచారం అందజేశారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మేడిపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విద్యార్థుల కారు అత్యంత వేగంతో ప్రయాణిస్తోందని, డ్రైవర్ స్పీడ్‌ను కంట్రోల్ చేయలేకపోవడమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని తెలిపారు. దీంతో కారు అదుపుతప్పి రోడ్డుపక్కన ఉన్న మెట్రో పిల్లర్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో కారు ముందుభాగం పూర్తిగా నుజ్జునుజ్జయ్యింది. వీరంతా ఒకే ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించినట్లు సమాచారం. ప్రమాద సమయంలో డ్రైవర్ మద్యం సేవించి ఉన్నాడా, లేదా అనే కోణంలో విచారణ జరుపుతున్నారు. విద్యార్థుల మృతితో వారి కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ఉండాలంటే వాహనదారులు, ముఖ్యంగా యువత సరైన జాగ్రత్తలు పాటించాలని మేడిపల్లి పోలీసులు సూచించారు. నగర శివార్లలో రోడ్లు ఖాళీగా ఉన్నాయని వేగం పెంచి వాహనాలు నడపడం ప్రమాదకరమన్నారు. తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని.. డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్లు వాడవద్దని సూచించారు.





# మున్సిపల్ ఎన్నికల్లో 'జాగృతి' అభ్యర్థులు

### ఫార్వర్డ్ బ్లాక్ 'సింహం' గుర్తుపై పోటీ

**హైదరాబాద్, జనవరి 28 :** రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ సింహం గుర్తుపై తెలంగాణ జాగృతి మద్దతుతో ఔత్సాహిక అభ్యర్థులు పోటీ చేయనున్నట్లు ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ జావెద్ లతీఫ్ వెల్లడించారు. ఈ నిర్ణయాన్ని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సమక్షంలో అధికారికంగా ప్రకటించారు. బుధవారం సాయంత్రం హైదరాబాద్‌లోని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ జాగృతి, ఏఐఎఫ్‌బీ నేతల మధ్య కీలక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మున్సిపల్ ఎన్నికలతో పాటు భవిష్యత్తులోనూ రెండు సంస్థలు కలిసి పనిచేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో ఏఐఎఫ్‌బీ రాష్ట్ర చైర్మన్ జావెద్ లతీఫ్, కన్వీనర్ జోజిరెడ్డి, ఉపాధ్యక్షుడు కె.బుచ్చిరెడ్డి, సెంట్రల్ కమిటీ సభ్యులు ఆర్వీఆర్ ప్రసాద్, తేజ్ దీప్ రెడ్డి, కొండ దయానంద్, ప్రధాన కార్యదర్శి కోమటిరెడ్డి తేజ్ దీప్ రెడ్డి, ఫైనాన్స్ సెక్రటరీ కె.నరేందర్ పాల్గొన్నారు. అలాగే నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు గౌడ్, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బీరన్న, నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి రాము, ఐవైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు ఆదిత్య, జనరల్ సెక్రటరీ కృష్ణమూర్తి సహా పలువురు ముఖ్య నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా కలిసి పనిచేస్తామని, ప్రజలకు ప్రత్యామ్నాయ రాజకీయ వేదికను అందించేందుకు ఈ భాగస్వామ్యం ఉపయోగపడుతుందని నేతలు తెలిపారు.

# పేదల నోరు కొడుతున్న ప్రధాని మోడీ

### ఉపాధిని మార్చడంపై నిరసనలో మహేశ్ కుమార్

**మెదక్,జనవరి28:** ప్రధాని మోడీ పేదవాళ్ళ నోటికాడి ముద్దను లాక్కోవాలని చూస్తున్నాడని టీ పీసీసీ చీఫ్ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ ఫైర్ అయ్యారు. జాతీయ ఉపాధి హామీ చట్టం పథకం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడాన్ని ఖండిస్తూ మెదక్ జిల్లాలో నరేగా బచావో, బీజేపీ హటావో నినాదంతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. మోడీ గరిబోళ్లను కష్ట దుతున్నారని అన్నారు. గరిబోళ్ళకోసం సోనియా గాంధీ అనంతపురం పర్యటనలో ఉన్నపుడు పనికి ఆహార పథకం తీసుకొచ్చారని చెప్పారు. అనంతరపురంలో అన్ని ఇళ్లకు తాళాలు ఉంటే...సోనియా గాంధీ మన్మోహన్ సింగ్ కు చెప్పి పనికి ఆహార పథకాన్ని మొదలు పెట్టారని చెప్పారు. గ్రామ జనం పటిష్టంగా ఉంటే గ్రామాలు సౌభాగ్యంగా ఉంటాయన్నారు. కానీ మోడీ, అదానీ, అంబానీల కోసం పనికి ఆహర పథకాన్ని తొలగించాలని చూస్తున్నారని విమర్శించారు. పనికి ఆహర పథకం కోసం సోనియా గాంధి, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ పార్లమెంట్ లో పోరాటం చేస్తున్నారని చెప్పారు. ఫిబ్రవరి నాటికి గ్రామీణ ఉపాధీ హామీ పథకం తీసుకొచ్చి 20 ఏళ్లు పూర్తవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ గరిబోళ్ల పార్టీ, ఎస్సీ,ఎస్టీ ,బీసీల వెనుక కాంగ్రెస్ పార్టీ ఉంటుంది. మోడీకి వ్యతిరేకంగా గ్రామాల్లో మహిళలు ముందుకు సాగాలని మహేష్ కుమర్ పిలుపునిచ్చారు.

# తెలంగాణలో మరో భారీ స్కామ్!

### హరీష్ రావు సంచలన వ్యాఖ్యలు

### హరీష్‌రావు ఆరోపణలపై జూపల్లి కౌంటర్



**హైదరాబాద్, జనవరి 28:** ఎక్సైజ్ శాఖలో భారీ అవినీతి జరుగుతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ కీలక నేత హరీష్ రావు తీవ్ర ఆరోపణలు చేశారు. మైక్రో బ్రూవరీస్ లైసెన్సుల జారీలో భారీ అక్రమాలు జరుగుతున్నాయని.. వీటిని దక్కించుకునేందుకు 110 దరఖాస్తులు వస్తే, వాటిలో కేవలం 25 మందికి మాత్రమే కట్టబెట్టేందుకు రంగం సిద్ధం చేశారని విమర్శించారు. ఇందులో ఓ ముఖ్య నేత కోటా కింద 21, సంబంధిత మంత్రి కోటా కింద 4 టెండర్లను ఖరారు చేశారని సంచలన ఆరోపణలు చేశారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో చిట్‌చాట్‌లో మాట్లాడిన హరీష్.. రాష్ట్ర ప్రభుత్వం పనితీరుపై మండిపడ్డారు. పారదర్శకంగా లాటరీ పద్ధతిలో లైసెన్సులు కేటాయించకుండా, నచ్చిన వారికి కట్టబెట్టేందుకు ప్రభుత్వం సిద్ధమైందని అన్నారు. సింగరేణిలో జరిగిన అక్రమాలపై ఇంకా మాట్లాడాల్సి ఉందని, ఈరోజు మాత్రం ఎక్సైజ్ శాఖలో జరుగుతున్న దోపిడీని బయటపెడుతున్నానని స్పష్టం చేశారు.

### ఆ సిస్టమ్ తెచ్చిందే బీఆర్ఎస్ ప్రభుత్వం

హరీష్ రావు ఆరోపణలపై ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కౌంటర్ ఇచ్చారు. అసలు మైక్రో బ్రువరిస్ సిస్టమ్ తెచ్చిందే బీఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు. గతంలో అసలు లాటరీ విధానం లేకుండానే మైక్రో బ్రువరీస్ కు అనుమతులు మంజూరు చేసిన ఘనత గులాబీ పార్టీకే దక్కుంతుదని ఎద్దేవా చేసారు. 50 దరఖాస్తులు వస్తే కేవలం 20 మందికి మాత్రమే మొత్తం కట్టబెట్టారని.. అప్పుడు ఎందుకు నోరుమెదపలేదని హరీష్ రావును నిలదీశారు. సింగూరు జలాల విషయంలో అబద్దపు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే సింగూరు జలాలను మైక్రో బ్రేవరికి సరఫరా చేశారని.. అదేపని తాము ఇప్పుడు చేస్తే.. ప్రభుత్వాన్ని అప్రతిష్ట పలు చేసే విధంగా మాట్లాడుతున్నారు ఆగ్రహం వ్యక్తం చేసారు. కాగా రాష్ట్రంలో మైక్రో బ్రువరీస్ కు లక్కీ డ్రా తీయకుండానే వాటి లెసెన్సులను మంత్రి ఆయన అనుచరునికి కేటాయించారని బుధవారం హరీష్ రావు ఆరోపించారు.

# వికసిత్ భారత్ వైపు దేశం పయనిస్తోంది

- పదేళ్లలో పేదల కోసం 4కోట్ల ఇళ్లు
- జల్ జీవన్ మిషన్‌తో గ్రామాలకు తాగునీరు
- వందేభారత్, అమృత్ భారత్ రైళ్ల ద్వారా సేవ
- ఆయుష్మాన్ భారత్‌తో కోట్లమందికి వైద్యం
- వరిధాన్యం ఉత్పత్తిలో ప్రపంచంలో నెం.1
- అక్వా, పాల ఉత్పత్తుల్లో భారత్ ముందంజ
- 11 ఏళ్లలో ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి
- జీఎస్టీ తగ్గింపుతో పెరిగిన కొనుగోలు శక్తి
- పవర్ టెక్నాలజీ హబ్‌గా మారుతున్న భారత్
- గ్రీన్ ఎనర్జీ రంగంలో పవర్ హౌస్‌గా భారత్
- పార్లమెంటు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం



**న్యూఢిల్లీ, జనవరి 28:** దేశం వికసిత్ భారత్ వైపు పయనిస్తోందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చెప్పారు. పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, గత పదేళ్లలో పేదల కోసం 4కోట్ల ఇళ్లు కట్టించామని, జల్ జీవన్ మిషన్ ద్వారా గ్రామాలకు తాగునీరు అందిస్తున్నామని రాష్ట్రపతి తెలిపారు. 'పదేళ్లలో 25కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చాం. సామాజిక న్యాయం ప్రాతిపదికన కేంద్రం పనిచేస్తోందన్నారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తొలి రోజైన బుధవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉభయసభల్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ప్రసంగిస్తూ.. వందేభారత్, అమృత్ భారత్ రైళ్ల ద్వారా సేవలు విస్తరించాం. ప్రతి పౌరుడికి జీవిత బీమా కల్పించడం ప్రభుత్వ లక్ష్యం. ఆయుష్మాన్ భారత్‌తో కోట్లమందికి వైద్యసేవలందిస్తున్నాం. వరి ఉత్పత్తిలో ప్రపంచంలోనే భారత్ నెం1 స్థానంలో నిలిచింది. అక్వా, పాల ఉత్పత్తుల్లో భారత్ ముందంజలో ఉందని రాష్ట్రపతి వెల్లడించారు. దేశంలో స్పేస్ టూరిజం అభివృద్ధికి ఎన్నో అవకాశాలున్నాయని రాష్ట్రపతి అన్నారు. భవిష్యత్‌లో అంతరిక్షంలో భారత స్పేస్ స్టేషన్ ఏర్పాటు చేస్తామని, జమ్మూకశ్మీర్‌లో అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జి నిర్మించామని గుర్తు చేశారు. గత 11 ఏళ్లలో భారత ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందిందని రాష్ట్రపతి చెప్పారు. అవినీతి కట్టడితో ప్రభుత్వ ప్రజాధనాన్ని సద్వినియోగం చేస్తోంది. జీఎస్‌టి స్లాబ్‌ల తగ్గింపుతో దేశ ప్రజల కొనుగోలు శక్తి పెరిగింది. యూరోపియన్ యూనియన్‌తో ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ చేసుకున్నాం. రూ.12లక్షల వార్షిక ఆదాయం వరకు ఆదాయపు పన్ను లేకుండా చేశాం. స్మార్ట్‌ఫోన్ల ఎగుమతుల్లోనూ భారత్ దూసుకెళ్తోంది. భారత్ పవర్ టెక్నాలజీ హబ్‌గా రూపొందుతోంది. గ్రీన్ ఎనర్జీ రంగంలో భారత్‌ను పవర్ హౌస్‌గా తయారు చేస్తున్నాం. భవిష్యత్‌లో 100 గిగావాట్ల న్యూక్లియర్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యం. 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి చర్యలు. వికసిత్ భారత్‌లో రైతుకు అధిక ప్రాధాన్యత ఉంటుందని రాష్ట్రపతి స్పష్టం చేశారు. గ్రామీణ ఉపాధి కల్పన కోసం జీ రామ్ జీ చట్టం తీసుకొచ్చాం. దేశాభివృద్ధిలో మహిళలకు కీలక పాత్ర కల్పించాం. ఆపరేషన్ సిందూర్.. మన సైనికుల సత్తా చాటింది. భారత్‌పై దాడిచేస్తే ఏం జరుగుతుందో ప్రపంచం చూసింది. రక్షణరంగ ఉత్పత్తుల ఎగుమతి రికార్డు స్థాయిలో పెరిగింది. ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్ డిఫెన్స్ ఉత్పత్తులకు గిరాకీ పెరిగింది. నానో చిప్‌ల తయారీపైనా భారత్ దృష్టి సారించింది. మైక్రో చిప్‌ల తయారీలో స్వయంసమృద్ధి సాధించాలి. ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలో 15లక్షల ఉద్యోగాలు సృష్టించగలిగాం. ముద్ర యోజన ద్వారా చిరువ్యాపారులకు భారీగా రుణాలు అందించాం. వంటి ఎన్నో ప్రభుత్వ కార్యక్రమాల్ని రాష్ట్రపతి తన ప్రసంగంలో వెల్లడించారు. పీఎం విశ్వకర్మ యోజనతో 20లక్షల మందికి శిక్షణ ఇస్తున్నామని రాష్ట్రపతి తెలిపారు. ఎన్డీఏ పదేళ్ల పాలనలో 25 కోట్ల మందికి పేదరికం నుంచి విముక్తి కల్పించినట్లు తెలిపారు. 100 కోట్లకు పైగా గ్యాస్ కనెక్షన్లు అందించామని.. ఆయుష్మాన్ భారత్ ద్వారా కోట్ల మందికి వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. వికసిత్ భారత్‌లో రైతులకు ప్రథమ ప్రాధాన్యం ఇచ్చామన్నారు. వ్యవసాయ మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తున్నట్లు పేర్కొన్నారు. ఆత్మనిర్భర్ భారత్ సాధన కోసం కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్రపతి పేర్కొన్నారు. భవిష్యత్తును దృష్టిలోపెట్టుకొని దేశం సంస్కరణల పథంలో దూసుకెళ్తోందన్నారు. పీఎల్‌ఐ పథకం కింద పారిశ్రామికోత్పత్తిని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల్లో గణనీయమైన ప్రగతి సాధించామన్నారు. సముద్ర వ్యాపారాన్ని మరింత పెంచేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు వెల్లడించారు. అంతకుముందు పార్లమెంట్‌కు చేరిన రాష్ట్రపతికి స్పీకర్ ఓం బిర్లా, ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, ప్రధాని మోడీ తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. ఆమెను సాదరంగా పార్లమెంట్ భవనంలోకి తోడ్కొని వెళ్లారు.



## సంపాదకీయం

# బహుళ ప్రయోజనాల ఒప్పందం!

ట్రంప్ టారిఫ్‌లతో ప్రపంచం అల్లకల్లోలం అవుతున్నది. అంతేగాకుండా సామ్రాజ్య విస్తరణ కాంక్ష పెరుగుతోంది. సొంతదేశం అమెరికాలోనే ట్రంప్ పట్ల తీవ్ర వ్యతిరేకత వస్తోంది. ఓ వైపు టారిఫ్‌లు మరోవైపు వీసాల కట్టడితో భారత్ లక్ష్యంగా ట్రంప్ పరోక్ష యుద్ధం మొదలు పెట్టాడు. ఒకవైపు ట్రంప్ టారిఫ్‌ల దూకుడు, మరోవైపు చైనా ఆధిపత్యం, కీలక ఉత్పత్తుల సరఫరాలపై నియంత్రణలతో ప్రపంచ వాణిజ్యంలో అనిశ్చిత పరిస్థితులు నెలకొన్నాయి. ఈయూ-భారత్ ఒప్పందంతో అటు అమెరికా దూకుడుకు అడ్డకట్ట వేయడం, ఇటు చైనా ఆధిపత్యానికి చెక్ పెట్టడం సాధ్యమవుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. భారత్, యూరోపియన్ యూనియన్ మధ్య వాణిజ్య ఒప్పందంపై 2007లో చర్చలు మొదలయ్యాయి. వివిధ కారణాలతో మధ్యలో నిలిచిపోయాయి. అంటే గత యూపిఎ హయాంలోనే ఈ ప్రక్రియ ప్రారంభం అయ్యిందని చెప్పుకోవాలి. తిరిగి 2022లో చర్చలు ప్రారంభమయ్యాయి. మొత్తంగా రెండు దశాబ్దాల అనంతరం ఒప్పందం కుదిరింది. గ్రీన్‌లాండ్ అంశంలో ట్రంప్ వ్యవహారశైలి, అమెరికా లేకుంటే యూర్‌పను ఎవరూ పట్టించుకోబోరన్న వ్యాఖ్యలు, టారిఫ్ విధిస్తానంటూ బెదిరించడం తో.. ఆగ్రహంతో ఉన్న ఈయూ భారత్‌తో ఒప్పందంపై చర్చలను వేగవంతం చేసింది. ఈక్రమంలో భారత్ ఆచితూచి మసలు కుంటోంది. ప్రపంచ దేశాలతో సయోధ్యకు యత్నిస్తోంది. కొందు చెప్పినట్లుగా అమెరికాను ఎదరించడం ఇప్పుడున్న పరిస్థితుల్లో సాధ్యం కాదు. ఎందుకంటే మన వాణిజ్యానికి తోడు, మన దేశీయులు లక్షల్లో అక్కడ ఉన్నారు. వారి ప్రయోజనాలు కూడా ముఖ్యం. కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీలు మోడీని విమర్శించడమే లక్ష్యంగా మన విదేశాంగ విధానంపై దుమ్ము పోస్తున్నారు. కానీ ఇది సరైన విషయం కాదు. భారత్, యూరోపియన్ యూనియన్ మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ఎడారిలో ఒయాసిస్సు లాంటిది. వాణిజ్యం కోసం అమెరికాపై ఆధారపడటాన్ని తగ్గించుకోవడం, ఇతర మార్కెట్లను అందిపుచ్చు కోవడం దిశగా భారత్ ముందడుగు వేస్తున్న క్రమంలో కొత్త వాణిజ్య ఒప్పందం ఓ పెద్ద ముందడుగా భావించాలి. యూరప్ దేశాలకు ఎగుమతి చేసే చాలా రకాల ఉత్పత్తులపై సుంకాలు పూర్తిగా తొలగి పోనున్నాయి. దీనితో భారత వ్యాపారులు, ఎగుమతిదారులకు దీర్ఘకాలిక ప్రయోజనం కలగనుంది. యూరప్ దేశాల నుంచి భారత్‌కు దిగుమతి అయ్యే కార్లు, వైన్స్, అత్యవసర ఔషధాలు వంటి వాటి ధరలు కూడా తగ్గనున్నాయి. యూరోపియన్ యూనియన్, భారత్ మధ్య భారీ ఒప్పందంపై సంతకాలు జరిగాయి. దీన్ని 'మదర్ ఆఫ్ ఆల్ డీల్స్' గా అభివర్ణించవచ్చు. ఇటు భారత్‌లోని 140 కోట్ల మంది, ఈయూలోని కోట్లాది మంది ప్రజలకు అద్భుతమైన అవకాశాలు లభిస్తాయి. భారత్, ఈయూ ఉమ్మడి జీడీపీ ప్రపంచ జీడీపీలో 25శాతం. ఇది ప్రపంచ వాణిజ్యంలో మూడో వంతుతో సమానం అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. యూరోపియన్ యూనియన్‌లో భాగమైన 27 దేశాల్లో ఈ ఒప్పందంపై చట్టాలు చేసిన త ర్వాత పూర్తిస్థాయిలో అమల్లోకి రానుంది. ఇందుకోసం ఆరు నెలల నుంచి ఏడాది సమయం పట్టవచ్చని అంచనా వేస్తున్నారు. కాగా, భారత్-ఈయూ సదస్సులో భాగంగా యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లెయెన్, యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియా కోస్టాలతో ప్రధాని మోదీ భేటీ అయి.. వాణిజ్యంతోపాటు ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న పరిస్థితులు, ప్రస్తుత పరిణామాలపై చర్చించారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం తోపాటు మొత్తం 13 అంశాలపై ఒప్పందాలు కుదుర్చుకున్నారు. వచ్చే ఐదేళ్లకు సంబంధించిన ఉమ్మడి వ్యూహాత్మక ఎజెండాను ఆమోదించారు. నిజానికి ఇదో పెద్ద ముందడుగుగా భావించాలి. భారత్ వేస్తున్న అడుగులను ట్రంప్ కూడా గమనిస్తున్నారు. బెదరింపు ధోరణులతో భారత్‌ను కట్టడి చేయడం సాధ్యంకాదని ఈ ఒప్పందంతో అర్థం కానుంది. ముఖ్యంగా భారత్ వస్తువులకు మార్కెట్ అవసరం. అది ఇప్పుడు కొంత తీరనుంది. 2030 నాటికి భారత్, ఈయూ మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, డిజటల్ కనెక్టివిటీ బలోపేతం చేసేందుకు.. ఉమ్మడి సమగ్ర, వ్యూహాత్మక ఎజెండాను అనుసరించాలని నిర్ణయించారు. ఇది యూరప్ దేశాల్లో భారత యువత ఉద్యోగాలు, విద్య, పరిశోధన రంగాల్లో మంచి అవకాశాలు పొందేందుకు కూడా తోడ్పడనుందని విశ్లేషణలు వస్తున్నాయి. శాస్త్ర సాంకేతిక భాగస్వామ్య ఒప్పందం పొడిగింపు, గ్రీన్ హైడ్రోజన్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు, రహస్య సమాచారం పరస్పర మార్పిడి ఒప్పందంపై చర్చలు చేపట్టడంపైనా కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా కార్ల దిగుమతిపై భారత్ యూరోపియన్ యూనియన్‌పై ఆధారపడుతోంది. యూరప్ నుంచి దిగుమతి అయ్యే కార్లపై ప్రస్తుతం 125శాతం వరకు సుంకాలు ఉన్నాయి. తాజా ఒప్పందం ప్రకారం కార్లపై సుంకాలు 40శాతానికి తగ్గుతాయి. తర్వాత దశలవారీగా 10శాతానికి తగ్గిస్తారు. దీనితో యూర్‌పకు చెందిన బీఎండబ్ల్యూ, ఆడి, మెర్సిడెజ్, లాంబోర్గిని, పోర్షే వంటి కార్ల ధరలు భారీగా తగ్గుతాయి. మరోవైపు భారత్ నుంచి యూరప్ దేశాలకు ఎగుమతి చేసే కార్లపైనా అక్కడి సుంకాలను 10శాతానికి తగ్గిస్తారు. ఇది భారత కంపెనీలకు ప్రయోజనం కలిగిస్తుంది. ఇలా పరస్పరం సుంకాల మినహాయింపు వల్ల మన ఉత్పత్తుకు కూడా ఎగుమతి మార్కెట్ లభిస్తుంది. ఇకపోతే యూరప్ దేశాల నుంచి భారత్‌కు వచ్చే వైన్, విస్కీ, వోడ్కా, బీర్ వంటివాటిపై 150శాతం వరకు దిగుమతి సుంకాలు ఉన్నాయి. క్యాన్సర్ ఔషధాలు, బరువు తగ్గించే మందులు సహా కీలక ఫార్మా ఉత్పత్తుల ధరలు 11 శాతం వరకు, వైద్య పరికరాలు ధరలు 25శాతం వరకు తగ్గుతాయి. మందుల తయారీకి వాడే ముడి పదార్థాల ధరలు తగ్గడం వల్ల దేశంలో ఫార్మా కంపెనీలకు ప్రయోజనం కలగనుంది. విమానాలు, మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ ఉత్పత్తులపై భారత సుంకాలు తగ్గుతాయి. దీనితో యూరప్ నుంచి వచ్చే సంబంధిత ఉత్పత్తుల ధరలు తగ్గుతాయి. ఇక భారత్ నుంచి యూరప్ దేశాలకు వస్త్రాలు, తోలు ఉత్పత్తులు, ఆభరణాల ఎగుమతులు గణనీయంగా పెరుగుతాయి. బిస్కట్లు, పాస్తా, చాకోలెట్లు, పండ్ల రసాలు వంటి ప్రాసెస్డ్ ఉత్పత్తులు, ఆలివ్ ఆయిల్, ఇతర నూనెలపై సుంకాలు ఎత్తివేయడం వల్ల ధరలు తగ్గే అవకాశం ఉంటుంది. నిజానికి ఇదో పెద్ద విజయంగా, కీలక పరిణామంగా చూడాలి. ప్రపంచంతో పోటీపడి మన ఉత్పత్తులను అమ్ముకోవడానికి అవకాశం ఏర్పడింది. అమెరికా విధిస్తున్న టారిఫ్‌ల బెడద నుంచి ఉపశమనానికి ఈ ఒప్పందం కీలకం కానుందనడంలో సందేహం లేదు.

# కిలో వెండి ధర రూ. 4,00,000

### పట్టపగ్గాలు లేని బంగారం, వెండి ధరలు

### రూ.3,220 మేర పెరిగిన బంగారం

### పదివేలు పెగిని 4లక్షలకు చేరిన వెండి

### ఇన్వెస్టర్ల పెట్టుబడులతో ధరల ర్యాలీ



**ముంబై, జనవరి 28:** దేశీయ మార్కెట్‌లో పసిడి, వెండి ధరలు పట్టపగ్గాల్లేకుండా పరుగులు తీస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో నెలకొన్న భౌగోళిక రాజకీయ అనిశ్చితులు, ఇన్వెస్టర్ల భారీ పెట్టుబడుల కారణంగా ధరలు సరికొత్త గరిష్టాలను తాకుతున్నాయి. తాజాగా పది గ్రాముల బంగారం ధర రూ. 3,220 మేర పెరగగా, వెండి ఏకంగా కిలోకు రూ. 10,000 ఎగబాకి ఇన్వెస్టర్లను విస్మయానికి గురిచేస్తోంది. తాజా పెరుగుదలతో హైదరాబాద్‌లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ. 1,65,170కి చేరింది. 22 క్యారెట్ల బంగారం ధర రూ. 2,950 పెరిగి రూ. 1,51,400 వద్ద కొనసాగుతోంది. దేశ రాజధాని ఢిల్లీలోనూ ఇవే ధోరణులు కనిపిస్తున్నాయి. సురక్షితమైన పెట్టుబడిగా భావించే బంగారం వైపు ఇన్వెస్టర్లు మొగ్గు చూపడం వల్ల ఈ స్థాయి ర్యాలీ కనిపిస్తోందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ప్రస్తుతం గ్లోబల్ మార్కెట్‌లో బంగారం కంటే వెండి ధరలే హాట్ టాపిక్‌గా మారాయి. 2025 జనవరిలో 30 డాలర్లున్న ఔన్సు వెండి ధర, కేవలం ఏడాది కాలంలోనే 270 శాతం పెరిగి 115 డాలర్లు దాటడం గమనార్హం. ప్రస్తుతం హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ. 4,00,000 మార్కును తాకింది. ఢిల్లీలో కిలో వెండి ధర రూ. 3.8 లక్షలుగా నమోదైంది. సెమీకండక్టర్లు, సోలార్ ప్యానెళ్లు, ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీల తయారీలో వెండి వినియోగం పెరగడం, 'సిల్వర్ ఇన్‌స్టిట్యూట్' నివేదిక ప్రకారం.. పారిశ్రామిక డిమాండ్ 4 శాతం తగ్గినా, వెండి ఈటీఎఫ్ ల మార్కెట్ డిమాండ్ 225 శాతం పెరిగింది. ధరలు ఇంకా పెరుగుతాయనే భయంతో ఇన్వెస్టర్లు అత్యుత్సాహంతో పెట్టుబడులు పెట్టడం వల్ల మార్కెట్‌లో ఒక 'బబుల్‌క్రియేట్ అయ్యిందని ' విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుత ధరల ర్యాలీని ఆర్థిక నిపుణులు 'అనవసరపు రద్దీ'గా అభివర్ణిస్తున్నారు. వెండికి గతంలో ధరలు పడిపోయినప్పుడు 80-90 శాతం విలువను కోల్పోయిన చరిత్ర ఉందని గుర్తు చేస్తున్నారు. షార్ట్-సెల్లర్లు తమ నష్టాలను పూడ్చుకోవడానికి చేసే ప్రయత్నాలు కూడా ధరలను పైకి నెడుతున్నాయని, ఈ దశలో కొత్తగా పెట్టుబడులు పెట్టేవారు ఆచితూచి వ్యవహరించాలని హెచ్చరిస్తున్నారు. మార్కెట్ ఒడిదుడుకులను గమనిస్తూ, తమ రిస్క్ సామర్థ్యం మేరకే నిర్ణయాలు తీసుకోవాలని సూచిస్తున్నారు.



# సరికొత్త ఆధార్ యాప్ లాంచ్

### సరళంగా, సురక్షితంగా ఉండేలా చర్యలు

**న్యూఢిల్లీ, జనవరి 28:** కేంద్ర ప్రభుత్వం సరికొత్త ఆధార్ యాప్‌ను లాంచ్ చేసింది. దేశ డిజిటల్ ప్రజా మౌలిక సదుపాయాలను బలోపేతం చేసే లక్ష్యంతో దీనిని తీసుకొచ్చింది. ఈ కొత్త యాప్‌తో ఆధార్ సర్వీసులు మరింత సరళంగా, సురక్షితంగా, యూజర్ ఫ్రెండ్లీగా మారనున్నాయి. బుధవారం దిల్లీలో డాక్టర్.అంబేడ్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఈ యాప్‌ను జాతికి అంకితం చేశారు. 2009లో ఇదే రోజున అంటే జనవరి 28న ఆధార్‌ను లాంచ్ చేశారు. ఈ యాప్ ద్వారా వెంటనే ఆధార్ వెరిఫికేషన్ చేసుకోవచ్చు. చిరునామా, మొబైల్‌నంబర్‌ను అప్‌డేట్ చేసుకునే సౌలభ్యం ఉంది. ఆధార్ కాంటాక్ట్ కార్డ్ ద్వారా అత్యంత గోప్యంగా కాంటాక్ట్ వివరాలను పంచుకోవచ్చు. ఎవరికైనా షేర్ చేసినప్పుడు మొత్తం వివరాలు కాకుండా అవసరమైనవి మాత్రమే కనిపించేలా ఏర్పాటు చేసుకోవచ్చు. ఎలాంటి సంక్లిష్టత లేకుండా యూజర్లకు అందుబాటులోకి సేవలు ఈ యాప్ ద్వారా ఐదుగురి వరకు ప్రొఫైల్ వివరాలు క్రియేట్ చేసుకోవచ్చు.

# మహారాష్ట్ర రాజకీయాల్లో తీరని విషాదం

### విమాన ప్రమాదంతో డిప్యూటీ సీఎం అజిత్ పవార్ దుర్మరణం

### పవార్‌తో పాటు ఇద్దరు సహాయకులు, ఇద్దరు పైలెట్లు మృతి



**ముంబై, జనవరి 28:** మహారాష్ట్ర రాజకీయాల్లో తీరని విషాద ఘటన చోటు చేసుకుంది. ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ అనంతరావు పవార్ బుధవారం బారామతి దగ్గర చార్టర్డ్ విమానం కూలిపోవడంతో దుర్మరణం చెందారు. ఈ ఘటనలో ఆయనతోపాటు విమానంలో ఉన్న మరో నలుగురు కూడా ప్రాణాలు కోల్పోయారు. ముంబై నుంచి బారామతి వెళ్తున్న ఈ ప్రైవేట్ ఎయిర్‌క్రాఫ్ట్ ఉదయం 8:45 గంటల సమయంలో క్రాష్ అయినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. అజిత్ పవార్ వయసు 66 సంవత్సరాలు. మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ ప్రయాణిస్తోన్న విమానం బారామతిలో ల్యాండ్ అయ్యే సమయంలో కుప్పకూలినట్టు తెలుస్తోంది. కూలిన వెంటనే విమానం నుంచి పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో విమానం రెండు ముక్కలైంది. అందులోని వారంత కాలి బూడిదయ్యారు. అజిత్ పవార్.. బారామతిలో బహిరంగ సభకు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్టు సమాచారం. ఘటనాస్థలిలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. కూలిపోయి అగ్నికి ఆహుతైన విమానంలో మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ తోపాటు, మరో ఇద్దరు సిబ్బంది ఒక పీఎస్‌ఓ, ఒక సహాయకుడు మరో ఇద్దరు పైలట్, కో-పైలట్ మొత్తం ఐదుగురు ఉన్నారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, విమానంలో ఉన్న ఏ ఒక్కరూ ఈ ప్రమాదం నుండి ప్రాణాలతో బయటపడలేదని డీజీసీఏ అధికారికంగా ప్రకటించింది. అజిత్ పవార్ నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అజిత్ పవార్ వర్గం అధ్యక్షులు. మహారాష్ట్రలో అత్యధిక కాలం ఉప ముఖ్యమంత్రిగా పనిచేసిన నాయకుడు. 2024 డిసెంబరు 5 నుంచి దేవేంద్ర ఫడ్నవీస్ ముఖ్యమంత్రిగా ఉన్న మహాయుతి ప్రభుత్వంలో ఏక్‌నాథ్ షిండేతో కలిసి డిప్యూటీ సీఎంగా పనిచేస్తున్నారు. ప్రమాదం వార్త తెలిసిన వెంటనే ఘటనా స్థలానికి రక్షణ సిబ్బంది, పోలీసులు, ఫైర్ సర్వీస్ బృందాలు చేరుకున్నాయి. డిప్యూటీ సీఎం విమాన ప్రమాదంలో చనిపోయారన్న వార్త తెలిసి ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, మరో ఉపముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, ఇతర నాయకులు దిగ్భ్రాంతికి గురయ్యారు. ప్రభుత్వం, ప్రతిపక్షాలు ఈ దుర్ఘటనపై తీవ్ర ఆవేదన, దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నాయి. ప్రజలు పెద్ద ఎత్తున ఘటనాస్థలానికి చేరుకున్నారు. బారామతి నియోజకవర్గం నుంచి బలమైన బేస్ ఉన్న అజిత్ పవార్.. శరద్ పవార్ అన్నయ్య కుమారుడు. రాజకీయంగా చాలా శక్తిమంతమైన వ్యక్తిగా ఎదిగారు. ఆయన మరణంతో మహారాష్ట్ర రాజకీయాల్లో భారీ లోటు ఏర్పడిందని పలువురు రాజకీయ ప్రముఖులు చెబుతున్నారు. పవార్ మృతితో మహాయుతి కూటమి, బారామతి ప్రాంతీయ రాజకీయాలపై తీవ్ర ప్రభావం పడనుంది.

### విమాన ప్రమాదంపై రాజకీయాలు తగవు

మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ మరణంపై రాజకీయాలు తగవని ఎన్సీపీ అధినేత శరద్ పవార్ స్పందించారు. విమాన దుర్ఘటన పూర్తిగా ప్రమాదమేనని.. దీన్ని రాజకీయం చేయొద్దని అన్నారు. విమాన ప్రమాదంపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అనుమానాలు వ్యక్తం చేసిన నేపథ్యంలో తొలిసారి మీడియా ముందుకు వచ్చిన శరద్ పవార్.. అజిత్ మరణం తీవ్ర దుఃఖాన్ని మిగిల్చిందన్నారు. అజిత్ పవార్ అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. ఓ సమర్థుడైన నాయకుడిని రాష్ట్రం కోల్పోయింది. జరిగిన నష్టాన్ని పూడ్చలేం.. కానీ, ప్రతిదీ మన చేతుల్లో లేదు. దయచేసి ఈ విషాదాన్ని రాజకీయం చేయొద్దని శరద్ పవార్ విజ్ఞప్తి చేశారు.

# చేసిన సేవకు తగిన గుర్తింపు

**మాజీ చైర్మన్ నరేష్‌కు మిత్రబృందం ఘన సన్మానం**

**ఆహ్వాన పత్రికల పంపిణీలో కీలక పాత్ర**

**బలిజ కులస్తుల ఐక్యమత్యమే బలం: డాక్టర్ జనార్ధన్**



**పలమనేరు, జనవరి 28 (సమయం న్యూస్):** స్థానిక బీజేసీ కళ్యాణ మండపంలో ఇటీవల జరిగిన 15వ వార్షికోత్సవ వేడుకల విజయం వెనుక నిలిచిన వారికి గుర్తింపు లభించింది. ఈ వేడుకలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను నియోజకవర్గ వ్యాప్తంగా అందజేయడంలో ప్రధాన భూమిక పోషించిన గంగమ్మ గుడి మాజీ చైర్మన్ నరేష్‌ను మిత్రబృందం ఘనంగా సన్మానించింది. ఆయన చేసిన నిస్వార్థ సేవకు గుర్తింపుగా శాలువా కప్పి సత్కరించి, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జనార్ధన్ మాట్లాడుతూ.. బాస్ (దీూూ) 15వ వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయని ఆనందం వ్యక్తం చేశారు. వేడుకల్లో భాగంగా నియోజకవర్గ పరిధిలోని బలిజ కులస్తులందరికీ ఆహ్వాన పత్రికలతో పాటు క్యాలెండర్లను కూడా పంపిణీ చేశామని వివరించారు. భవిష్యత్తులోనూ బలిజ కులస్తులందరూ ఇదే ఐక్యమత్యంతో ఉంటూ, అన్ని కార్యక్రమాలను దిగ్విజయంగా నిర్వహించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోటీశ్వరులు, పుష్పాల వెంకటేశ్వర్లు, శ్యామ్ కుమార్ తదితరులు పాల్గొని నరేష్‌ను అభినందించారు.

# లక్ష్మీపూర్‌లో నీటి గోస..

**పాలక వర్గం ఉన్నా పర్యవేక్షణ కరువు**

**పిచ్చి మొక్కల నడుమ బావి.. మోటార్ లేక నిరుపయోగం**

**ఎస్సీ కాలనీ వాసులకు తప్పని తిప్పలు**

**వేసవి రాకముందే బాగు చేయాలి: మాజీ ఎంపీటీసీ లావణ్య**



**గొల్లపెల్లి, జనవరి 28 (సమయం న్యూస్):** జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం లక్ష్మీపూర్ గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రరూపు దాల్చింది. ప్రజలకు తాగునీరు అందించాల్సిన బావి చుట్టూ పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలు పెరిగిపోయి పూర్తిగా నిరుపయోగంగా మారింది. గతంలో గ్రామానికి పాలకవర్గం లేకపోవడంతో గ్రామస్తులు అనేక ఇబ్బందులు పడ్డారని, ఇప్పుడు కొత్త పాలకవర్గం కొలువుదీరినప్పటికీ పరిస్థితిలో మార్పు లేదని, పర్యవేక్షణ కరువైందని విమర్శలు వినిపిస్తున్నాయి. బావికి కనీసం మోటార్ కూడా బిగించకపోవడంతో, దీనిపైనే ఆధారపడ్డ ఎస్సీ కాలనీ వాసులు తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారని మాజీ ఎంపీటీసీ సభ్యులు గోవిందుల లావణ్య, జలపతి ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా స్పందించి, రాబోయే వేసవి కాలం తీవ్రతను దృష్టిలో ఉంచుకోవాలని వారు కోరారు. వెంటనే బావి చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి, కొత్త మోటార్ అమర్చి బావిని తిరిగి ఉపయోగంలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అప్పుడే కాలనీ వాసుల దాహార్తి తీరుతుందని పేర్కొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో దంపతుల మృతి

**ఆటోను ఢీకొట్టిన ట్రాక్టర్.. అక్కన్నపేట వద్ద ఘోర దుర్ఘటన**

**స్పాట్‌లోనే భార్య.. ఆసుపత్రికి తరలిస్తుండగా భర్త మరణం**

**అడిషనల్ ఎస్పీ మానవత్వం.. క్షతగాత్రులకు సాయం**





**రామాయంపేట, జనవరి 28 (సమయం న్యూస్):** మెదక్ జిల్లా రామాయంపేట మండలం అక్కన్నపేట శివారులో బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో కామారెడ్డి జిల్లా బిక్నూరు మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన భార్యాభర్తలు మృత్యువాత పడటంతో ఆ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతులు పూసల బాలరాజు, ఆయన భార్య మంజుల (30)గా గుర్తించారు. వీరు వారంతపు సంతల్లో మిర్చి బజ్జీలు విక్రయిస్తూ జీవనం సాగిస్తుంటారు. వ్యాపార నిమిత్తం కుటుంబ సభ్యులతో కలిసి ఆటోలో అవుసులపల్లి వెళ్తుండగా, రామాయంపేట - అక్కన్నపేట గ్రామాల మధ్య ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ వీరి ఆటోను బలంగా ఢీకొట్టింది.

**మానవత్వం చాటుకున్న ఏఎస్పీ**

ఈ ప్రమాద తీవ్రతకు ఆటోలో ప్రయాణిస్తున్న మంజుల అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, తీవ్రంగా గాయపడిన బాలరాజును, ఇతర కుటుంబ సభ్యులను 108 అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో బాలరాజు కూడా మృతి చెందాడు. అదే ఆటోలో ఉన్న మరికొందరు కుటుంబ సభ్యులకు తీవ్ర గాయాలయ్యాయి. ఇదే సమయంలో మెదక్ నుంచి రామాయంపేట వైపు వస్తున్న అడిషనల్ ఎస్పీ ప్రమాదాన్ని గమనించి వెంటనే స్పందించారు. క్షతగాత్రులను తన సిబ్బంది సాయంతో అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించి మానవత్వాన్ని చాటుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





# మన్యంకొండ బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**కోటకద్ర నుంచి గుట్టపైకి సాగిన స్వామివారి పల్లకి సేవ**

**అళహరి వంశీయుల ఇంటి నుంచి సాంప్రదాయబద్ధంగా ఊరేగింపు**

**హరినామ స్మరణతో మార్మోగిన కోటకద్ర వీధులు**

**దేవరకద్ర, జనవరి 28 (సమయం న్యూస్):** మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రమైన మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు బుధవారం రాత్రి అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో అద్యంతం కీలకమైన ఘట్టం ఆవిష్కృతమైంది. కోటకద్ర గ్రామంలోని అళహరి వంశీయుల ఇంటి నుంచి స్వామివారిని పల్లకిలో ఉంచి, గుట్టపైన ఉన్న దేవస్థానం వద్దకు ఊరేగింపుగా తీసుకువెళ్లారు. ఈ వేడుకను కనులారా వీక్షించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. భక్తుల కోలాహలం పురోహితుల వేదమంత్రాలు, సన్నాయి వాయిద్యాల నడుమ, భక్తుల 'హరినామ స్మరణ' మిన్నంటగా స్వామివారి ఊరేగింపు కన్నుల పండువగా ముందుకు సాగింది. ఈ శోభాయాత్రలో భక్తులు కోలాటాలు, భజనలతో సందడి చేయడంతో కోటకద్రలో పూర్తి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అంతకుముందు దేవస్థానం చైర్మన్, వంశపారంపర్య ధర్మకర్త అళహరి మధుసూదన్ కుమార్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ పల్లకి సేవను లాంఛనంగా ప్రారంభించారు. రంగురంగుల పూలతో అలంకరించిన పల్లకిలో స్వామివారు భక్తులకు అభయమిస్తూ దర్శనమిచ్చారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు.

# కెమిస్ట్స్ & డ్రగ్గిస్ట్స్ ప్రధాన కార్యదర్శిగా రాజు

**రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా బాధ్యతల స్వీకరణ**

**కోశాధికారిగా పెండం కృష్ణకుమార్ ప్రమాణం**

**చేగుంట వాసికి దక్కిన రాష్ట్ర పదవిపై హర్షం**



**చేగుంట, జనవరి 28 (సమయం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రానికి చెందిన తొడుపునూరి రాజు బాధ్యతలు స్వీకరించారు. బుధవారం రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన అధికారికంగా ప్రమాణ స్వీకారం చేసి పగ్గాలు చేపట్టారు. ఇదే వేదికపై అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారిగా పెండం కృష్ణకుమార్ కూడా ప్రమాణ స్వీకారం చేశారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొడుపునూరి రాజు మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి అప్పగించిన ఈ బాధ్యతను నిష్పక్షపాతంగా, మనస్సాక్షిగా నిర్వర్తిస్తానని స్పష్టం చేశారు. అసోసియేషన్ అభివృద్ధికి, సభ్యుల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. కాగా, చేగుంట గ్రామానికి చెందిన వ్యక్తికి రాష్ట్ర స్థాయి పదవి దక్కడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ, రాజుకు అభినందనలు తెలియజేశారు.

# విద్యుత్ షాక్‌తో కౌలు రైతు మృతి

**వసురం తండాలో విషాదం**



**కొల్చారం, జనవరి 28 (సమయం న్యూస్):** కొల్చారం మండలంలో బుధవారం సాయంత్రం విషాదం చోటుచేసుకుంది. విద్యుత్ ప్రమాదంలో ఓ కౌలు రైతు ప్రాణాలు కోల్పోయాడు. స్థానికుల కథనం ప్రకారం.. వసురం తండాకు చెందిన మాలావత్ శ్రీను (43) అంసన్ పల్లి గ్రామానికి చెందిన ఓ రైతు వద్ద ఐదు ఎకరాల పొలం కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నాడు. బుధవారం సాయంత్రం పొలం వద్దకు వెళ్లిన శ్రీను, బోరు మోటార్ నడవకపోవడంతో స్టార్టర్ బాక్స్‌ను పరిశీలించే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో స్తంభం నుంచి వచ్చిన వైరు తగలడంతో ఒక్కసారిగా విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. రాత్రి అవుతున్నా శ్రీను ఇంటికి రాకపోవడంతో ఆందోళన చెందిన భార్య దేవిలి పొలం వద్దకు వెళ్లి చూడగా, భర్త విగతజీవిగా పడి ఉండటం గమనించి బోరున విలపించింది. ఆమె కేకలు విన్న తండావాసులు, స్థానిక సర్పంచ్ వినోద్ ఘటనా స్థలానికి చేరుకుని పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై మొయినుద్దీన్ సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు



# పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా మహేందర్

**రంగధాముని పల్లెలో నూతన కమిటీ ఎన్నిక.. ఏకగ్రీవంగా ఎంపికైన పాలకవర్గం**

**గొల్లపెల్లి, జనవరి 28 (సమయం న్యూస్):** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రంగధాముని పల్లె గ్రామంలో పద్మశాలి సేవా సంఘం నూతన పాలకవర్గాన్ని ఎన్నుకున్నారు. కుల పెద్ద మాటేటి పోషమల్లు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా కొత్త కమిటీని ప్రకటించారు. సంఘం నూతన అధ్యక్షులుగా గుంటుకుల మహేందర్ ఎన్నికవ్వగా, ఉపాధ్యక్షులుగా పెద్దూరి తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా రాపెల్లి శ్రీహరి బాధ్యతలు చేపట్టారు. అలాగే సహాయ కార్యదర్శిగా భోగ ప్రశాంత్, కోశాధికారిగా జక్కుల మల్లేశం ఎన్నికైనట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం నూతన పాలకవర్గ సభ్యులను పెగడపల్లి మండల పద్మశాలి సంఘం నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గాజుల గంగామల్లేశం, ఉపాధ్యక్షులు గాలిపల్లి సత్తయ్య, కార్యదర్శి భోగ గంగాధర్, ప్రధాన కార్యదర్శి అందె వెంకటేశం తదితరులు పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.



# టాస్క్ ఫోర్స్ సీఐ రాజశేఖర్ రెడ్డి బర్త్‌డే

**రాంపూర్‌లో యువతతో కలిసి కేక్ కటింగ్.. అభిమానుల మధ్య ఘనంగా వేడుకలు**

**కొల్చారం, జనవరి 28 (సమయం న్యూస్):** ప్రస్తుత టాస్క్ ఫోర్స్ సీఐ, మాజీ మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం కొల్చారం మండలం రాంపూర్ గ్రామంలో అంబరాన్నంటాయి. గతంలో మెదక్ రూరల్ సీఐగా విధులు నిర్వహించిన రాజశేఖర్ రెడ్డి, తన పనితీరుతో మండల ప్రజలతో, యువతతో మంచి సంబంధాలు ఏర్పచుకుని అందరి ఆదరాభిమానాలు సంపాదించుకున్నారు. ప్రస్తుతం ఆయన టాస్క్ ఫోర్స్ విభాగంలో పనిచేస్తున్నప్పటికీ, ఆయనపై ఉన్న అభిమానంతో రాంపూర్ గ్రామ సర్పంచ్ సంగమేశ్వర్ ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రాజశేఖర్ రెడ్డి గ్రామానికి విచ్చేసి, వందలాది మంది యువకులు, అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. యువత ఆయనకు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీశైలం, గ్రామ ముఖ్యులు పోచయ్య, మధు, మోహన్, గంగరాజు, ప్రశాంత్, రవి, సోమశేఖర్, మంగమ్మలతో పాటు పెద్ద సంఖ్యలో యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కేబుల్ ఛానల్స్, చిన్న పత్రికలకు న్యాయం చేయాలి

**హైదరాబాద్, జనవరి 28:** జర్నలిస్టుల అక్రిడిటేషన్ల జారీకి సంబంధించి ప్రభుత్వం విడుదల చేసిన జీవోలో మరిన్ని సవరణలు అవసరమని, కేబుల్ ఛానల్స్, చిన్న పత్రికలకు న్యాయం చేయాలని టీయూడబ్ల్యూజే (ఐ-143) నాయకులు కోరారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్‌లో ఐ అండ్ పీఆర్ కమిషనర్ సి.హెచ్. ప్రియాంకను కలిసి సంఘం తరపున వినతిపత్రం అందజేశారు. గతంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో జరిగిన చర్చల సారాంశాన్ని, సవరించిన జీవో-109లో పరిగణనలోకి తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా కేబుల్ టీవీ ఛానల్స్‌కు పాత జీవో-239 ప్రకారం హైదరాబాద్ హెడ్ క్వార్టర్స్‌లో ఉండే 12 అక్రిడిటేషన్లను, ప్రతి జిల్లా కేంద్రంలో ఉండే 4 కార్డులను యథావిధిగా కొనసాగించాలని కోరారు. ప్రస్తుతం సవరించిన జీవోలో ఈ అంశం లేదని, దీనిని తప్పనిసరిగా చేర్చాలని స్పష్టం చేశారు. అలాగే మధ్యతరహా, చిన్న పత్రికలకు గతంలో ఉన్నట్లుగా నియోజకవర్గానికి ఒక అక్రిడిటేషన్ కార్డు సౌకర్యాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. వీటితో పాటు ఫ్రీలాన్స్ జర్నలిస్టులకు గుర్తింపు కార్డు జారీ చేయడానికి ప్రస్తుతం ఉన్న 15 ఏళ్ల అనుభవ పరిమితిని 10 ఏళ్లకు తగ్గించాలని కమిషనర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో తెంజు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.రమణ కుమార్, టీయూడబ్ల్యూజే కోశాధికారి పి.యోగనంద్, రాష్ట్ర సహాయ కార్యదర్శి యార నవీన్ కుమార్, నగర ప్రధాన కార్యదర్శి సోమేశ్వర్, కోశాధికారి బాపు రావు తదితరులు పాల్గొన్నారు.

# మేడారం జాతర షురూ

● పెళ్లి కొడుకుగా ముస్తాబై కాలినడకన బయలుదేరిన పగిడిద్దరాజు

**మేడారం జనవరి28( సమయం న్యూస్) :** మహబూబాబాద్ జిల్లా పొనుగొండ్ల గ్రామం నుంచి మార్బలంతో అడవి మార్గంలో కాలినడకన ప్రయాణం పగిడిద్దరాజుకు మేడారం సమ్మక్క దేవాలయం నుంచి పట్టువస్త్రాలు తెచ్చిన పెనక వంశీయులకు సమర్పించిన మంత్రి సీతక్క అచారం ప్రకారం పగిడిద్దరాజు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని మేడారం తరలించారు. అడవి మార్గంలో బయలుదేరిన స్వామి వారు కార్లపల్లి గుండ్ల వాగు మీదుగా ములుగు జిల్లా గోవిందరావుపేట లక్ష్మీపురంలో రాత్రి బస లక్ష్మీపురం నుండి తెల్లవారిన బయలుదేరి 28 రాత్రి మేడారం గద్దల మీదకు పగిడిద్దరాజు

## మేడారంలో ఫస్ట్ రెస్పాండర్ 108 బైక్ అంబులెన్స్‌లు

● భక్తుల భద్రతకు 40 మొబైల్ అంబులెన్స్‌ల ఏర్పాటు

**మేడారం: జనవరి28( సమయం న్యూస్) :** శ్రీ సమ్మక్క--సారలమ్మ మేడారం మహాజాతర సందర్భంగా భక్తులకు తక్షణ వైద్య సహాయం అందించేందుకు జిల్లా యంత్రాంగం ఫస్ట్ రెస్పాండర్ 108 బైక్ అంబులెన్స్ సేవలను విస్తృతంగా ఏర్పాటు చేసింది.మేడారం జాతర ప్రాంతమంతటా మొత్తం 40 ఫస్ట్ రెస్పాండర్ 108 బైక్ అంబులెన్స్‌లను వివిధ కీలక ప్రాంతాల్లో మోహరించారు. భారీ రద్దీ ఉన్న ప్రాంతాల్లోనూ వేగంగా చేరుకుని వైద్య సహాయం అందించేందుకు వీలుగా ఈ బైక్ అంబులెన్స్‌లను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.ఈ మొబైల్ 108 సేవల ద్వారా జ్వరం, తలనొప్పి, వాంతులు, అలసట వంటి స్వల్ప ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న భక్తులకు తక్షణ ఫస్ట్ ఎయిడ్‌తో పాటు అవసరమైన ప్రాథమిక మందులు అందిస్తున్నారు.అలాగే, పరిస్థితి విషమంగా ఉన్న సందర్భాల్లో భక్తులను వెంటనే సమీప ఆసుపత్రులకు తరలించే ఏర్పాట్లు కూడా చేసినట్లు తెలిపారు. జాతర కాలమంతా ఈ సేవలు నిరంతరంగా అందుబాటులో ఉంటాయని అధికారులు వెల్లడించారు.భక్తుల భద్రత, ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం పగడ్బందీ చర్యలు చేపట్టింది.

## ఎన్నికల నామినేషన్ పక్రియను పరిశీలన



**చేర్యాల జనవరి28(, సమయం న్యూస్) :** 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలు - 2026 ప్రక్రియలో మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి చేర్యాల పట్టణంలోని పాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన పురపాలక సంఘం మరియు దుబ్బాక మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన నామినేషన్ ప్రక్రియను ను జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ..మునిసిపాలిటీ ఎన్నికలు నిర్వహించడానికి రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేశారు. మన జిల్లాలో చేర్యాల, గజ్వేల్, దుబ్బాక, హుస్నాబాద్ మున్సిపాలిటీలో ఈ రోజు నుండి 3 రోజుల పాటు ఉదయం 10.30 నుండి సాయంత్రం 5 గంటల వరకు ఆయా మున్సిపల్ సెంటర్ లో నామినేషన్ స్వీకరించడం జరుగుతుంది. 4 మున్సిపాలిటీల్లో 72 వార్డులలో 176 పోలింగ్ స్టేషన్ లలో ఫిబ్రవరి 11 వ తేదీన పోలింగ్, 13 వ తేదీన కౌంటింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. స్టేట్ ఎలక్షన్ కమిషన్ నియమావళి ప్రకారం సెంటర్ చుట్టు 100 మీటర్లలో 144 సెక్షన్ అమలుతో పాటు నామిని అభ్యర్థితో పాటు ఇద్దరిని మాత్రమే లోపలికి పంపించాలని పోలీస్ సిబ్బందిని ఆదేశించారు. నామిని అభ్యర్థి సెంటర్ కి వచ్చిన సమయం నుండి నామినేషన్ వేసి బయటికి వెళ్ళే సమయాన్ని నోట్ చేసుకుని మొత్తం ప్రక్రియను వీడియో తీయించాలని మున్సిపల్ కమిషనర్లు ఆదేశించారు. నామినేషన్ సెంటర్ లో ఫోన్ అనుమతి లేదని అన్ని సెంటర్లలో 100 శాతం వెబ్ కాస్టింగ్ చేస్తున్నామని తెలిపారు.

## చిట్లపల్లి ప్రాథమిక పాఠశాల సందర్శించిన జిల్లా పంచాయతీ అధికారి

● మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులను నాణ్యత గురించి అడిగి తెలుసుకున్న

● జిల్లా పంచాయతీ అధికారి జయసుధ



**కొడంగల్ మండలం, జనవరి,28(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా పంచాయతీ అధికారి జయసుధ బుధవరం కొడంగల్ మండలం లోని చిట్లపల్లి ప్రాథమికొన్నత పాఠశాలను సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె పాఠశాల ఆవరణలో గల పురాతన భవనాన్ని పరిశీలించి వెంటనే ఇంజనీరింగ్ సిబ్బందిని పంపించి వారిచ్చే నివేదిక ఆధారంగా మరమ్మతులు చేయాలా లేక దాన్ని తొలగించి వేరేది ఏర్పాటు చేయాలా అనేది పరిశీలించి తరగతి గదుల కొరత తీరుస్తామన్నారు.పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులను నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. ఆమెతోపాటు ఎంపీడీవో ఉషశ్రీ చిట్లపల్లి గ్రామ సర్పంచ్ జ్యోతిఉపసర్పంచ్ చంద్రకళ వార్డు సభ్యులు హబీబుల్లా కార్యదర్శి కృష్ణవేణి గ్రామస్తులు సాయిరెడ్డి తదితరులున్నారు

## ఎన్నికల పరిశీలకుల నియామకం

**నిజామాబాద్, జనవరి 28 ( సమయం న్యూస్)** మున్సిపల్ ఎన్నికలను పురస్కరించుకుని రాష్ట్ర ఎన్నికల సంఘం జిల్లాకు ఎన్నికల పరిశీలకులను నియమించిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఎన్నికల సాధారణ పరిశీలకులుగా తెలంగాణ టెక్నాలజికల్ సర్వీసెస్ మేనేజింగ్ డైరెక్టర్ సీహెచ్.సత్యనారాయణ రెడ్డిని, ఎన్నికల వ్యయ పరిశీలకులుగా కామారెడ్డి జిల్లా ఆడిట్ అధికారి జె.కిషన్ పమర్ ను నియమించిందని తెలిపారు.

# నామినేషన్ స్వీకరణ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

● ఎన్నికల కమిషన్ జారీ చేసిన నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ నామినేషన్లను స్వీకరించాలి-

● నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట, జనవరి,28(సమయం న్యూస్) :** నారాయణపేట జిల్లా కేంద్ర మున్సిపాల్టీ కార్యాలయంలో మున్సి పల్ వార్డు ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను బుధవారం జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సిక్తా పట్నాయక్ పరిశీలించారు. ముందుగా ఫ్రీ స్క్రూటినీ, హెల్ప్ డెస్క్ ను సందర్శించి ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఏమైనా అనుమానాలు ఉంటే హెల్ప్ డెస్క్ ద్వారా నివృత్తి చేయాలని సూచించారు. అలాగే మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 24 వార్డుల నామినేషన్ల స్వీకరణ కేంద్రాలలో ఆర్ వో ల మాట్లాడి నామినేషన్లు తీసుకునేందుకు ఏమేమి ఏర్పాట్లు చేశారని, అవసరమైన అన్ని పత్రాలు, వార్డు రిజిస్టర్ లు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ వేసేందుకు వచ్చేఅభ్యర్థులకు కనీస సౌకర్యాలు కల్పించాలని కమిషనర్ కు సూచించారు. నామినేషన్ల స్క్రూటినీ సమయంలో ఎక్కువ మంది అభ్యర్థులు వస్తే ఎలా చేస్తారనీ ప్రశ్నించగా ఒక్కొక్కరిని పిలుస్తామని మిగతా వారు వేచి ఉండేందుకు బయట షామియానాలు ఏర్పాటు చేసినట్లు కమిషనర్ తెలిపారు. ఫ్రీ స్క్రూటినీ ఉన్నందున నామినేషన్లు తిరస్కరణ కు గురయ్యే అవకాశం తక్కువగా ఉంటుందని ఆర్.వో చెప్పారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా లోని నారాయణపేట, మక్తల్, కోస్గి, మద్దూర్ మున్సిపాలిటీల ఎన్నికలకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఆయా మున్సిపాలిటీల్లో బుధవారం నుంచి నామినేషన్ల స్వీకరణ కోసం అన్ని రకాల సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు కల్పించినట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ నామినేషన్లు స్వీకరించాలని అధికారులకు సూచించారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ నేటి నుంచి ఈ నెల 30వ తేదీ వరకు కొనసాగుతుందని,నామినేషన్ల ఉప సంహరణ తర్వాత వచ్చే నెల 11న పోలింగ్ జరుగుతుందని ఆమె స్పష్టం చేశారు.

### కడియం శ్రీహరి,నాకు టికెట్ రాదు అంటున్నావు కదా,

# దమ్ముంటే నువ్వు రాజీనామా చేయ్.

### బీ ఆర్ ఎస్ పార్టీ బీ ఫామ్ తీసుకొని వచ్చి నీ మోహన కొడుతా

- డాక్టర్ రాజయ్య

- స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పై

- బిఆర్ఎస్ జెండానే ఎగురుతుంది



**స్టేషన్ ఘనపూర్ జనవరి28( సమయం న్యూస్).:** స్టేషన్ ఘనపూర్ తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనాపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య గారు సంచలన వ్యాఖ్యలు చేశారు.స్టేషన్ ఘనాపూర్ మున్సిపాలిటీలో రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ జెండానే ఎగరబోతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో తాను పార్టీపై అసంతృప్తితో ఉన్నట్లు జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని స్పష్టం చేశారు.తనపై అసత్య ప్రచారాలు చేస్తున్నది కడియం శ్రీహరి అని ఆరోపించారు. ఈ ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని, స్టేషన్ ఘనాపూర్ నియోజకవర్గంలో అత్యధికంగా నాయకులను తయారు చేసిన ఘనత తనదేనని పేర్కొన్నారు.నేడు జరిగే మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుచుకుంటుందని జోస్యం చెప్పారు. కడియం శ్రీహరిని ఉద్దేశించి మాట్లాడుతూ, "నీకు సిగ్గు శరం ఉంటే బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయి. నాకు బీఫామ్ రాదు అంటూ ప్రచారం చేస్తున్నావు కదా... నీవు రాజీనామా చేసిన మరుక్షణమే బిఆర్ఎస్ పార్టీ బీఫామ్ తీసుకువచ్చి నీ ముఖాన కొడతా" అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.తనను రాజకీయంగా సమాధి చేయాలనే ఆదేశాలు కేసీఆర్ నుంచి ఉన్నాయంటూ వస్తున్న ప్రచారాన్ని కూడా ఆయన ఖండించారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడి రాజ్యాంగానికి తూట్లు పొడిచింది నీవు కాదా అని కడియం శ్రీహరిపై విమర్శలు గుప్పించారు.అలాగే, ఆరూరి రమేష్ తన వ్యక్తిగత కారణాలతో పాటు అనుచరుల కోరిక మేరకు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. రమేష్‌ను తన తమ్ముడిగా భావిస్తూ పార్టీలోకి ఆహ్వానిస్తున్నామని డాక్టర్ రాజయ్య వెల్లడించారు.రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో స్టేషన్ ఘనాపూర్ గడ్డపై ఎగిరేది బిఆర్ఎస్ జెండానేనని ఆయన మరోసారి స్పష్టం చేశారు.

## జాగ్రత్తలు పాటిద్దాం ప్రమాదాలు తగ్గిందాం.

● నారాయణ పేట జిల్లా ఎంవిఐ బోధిశ్రీ భూపతి



**కోస్గి మండలం,జనవరి,28(సమయంలో న్యూస్) :** జాగ్రత్తలు వహిస్తూ ప్రయాణాలు కొనసాగించడం వల్ల ప్రమాదాలు తగ్గించవచ్చని నారాయణ పేట జిల్లా రావణా శాఖాధికారిణి బోధి శ్రీ భూపతి అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా బుధవారం నారాయణపేట జిల్లా కోస్గి మండలం మీర్జాపూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రోడ్డు భద్రత పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు, కాలినడకన వెళ్లేటప్పుడుకూడా రోడ్డు నియమాలు పాటించాలని అన్నారు. మద్యం సేవించి, సెలఫోన్ లో మాట్లాడుతూ వాహనాలు నడుపరాదని అన్నారు. ద్విచక్ర వాహనదారుడు తప్పక హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. ఈ విషయంపై విద్యార్థులు తమ తల్లితండ్రులకు, కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలని కోరారు. అదేవిధంగా వారి ద్వారా రోడ్డు నియమాలు పాటిస్తామని హామీ పత్రాలు పొందాలని అన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు గాయపడినవారిని వెంటనే ఆసుపత్రికి తరలించేందుకు కృషి చేయాలని కాపాడిన వారికీ కేంద్ర ప్రభుత్వం రహవీర్ అవార్డుపేరిట 25 వేల రూపాయల నగదు బహుమతి అందిస్తున్నదని తెలిపారు. సింగిల్ రోడ్డు పై కాలి నడకన వెళ్లేవారు అయితే కుడివైపున, డబుల్ రోడ్డు పై అయితే ఎడమవైపున నడవాలని అన్నారు. అనంతరం ఇటీవల జిల్లా స్థాయిలో నిర్వహించిన రోడ్డు భద్రత విద్యా పోటీలలో జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చిన పాఠశాల విద్యార్థులు.. మమత, నవ్యశ్రీ, అక్షితలను ఆమె అభినందించారు.అంతకుముందు రోడ్డు ప్రమాదాలపై వీడియో చిత్రం తిలకించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జనార్ధన్ రెడ్డి, ఉపాధ్యాయులు సిద్రాములు, వార్ల మల్లేశం, సంతోష్, భీమయ్య, మల్లయ్య, రహమత్ పాషా, రాజమణి, తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్

● ఎన్నికల విధులను పక్కాగా నిర్వహించాలని అధికారులకు దిశా నిర్దేశం



**నిజామాబాద్, జనవరి 28( సమయం న్యూస్).** ఎన్నికల సంఘం నిబంధనలు పాటిస్తూ నామినేషన్ల ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని, ఎన్నికల విధుల పట్ల జాగరూకతతో వ్యవహరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను కలెక్టర్ బుధవారం సందర్శించారు. నిజామాబాద్ నగర పాలక సంస్థ పరిధిలోని కంఠేశ్వర్ మున్సిపల్ జోన్ ఆఫీసు, టీటీడీ కల్యాణ మండపంలలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్, నామినేషన్ ఫారంలు, రిజిస్టర్లను పరిశీలించారు. అదేవిధంగా కామారెడ్డి జిల్లా ఇంచార్జి కలెక్టర్ గా కొనసాగుతున్న నేపథ్యంలో బాన్సువాడ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహిస్తున్న నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను సైతం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మొదటి రోజు ఆయా డివిజన్లు, వార్డు స్థానాలకు దాఖలైన నామినేషన్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, అప్పీళ్ల పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటి చేసే అభ్యర్థుల ప్రకటన తదితర ప్రక్రియలు పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దాఖలైన నామినేషన్ల వివరాలను జాగ్రత్తగా పరిశీలించుకుని, వెంటవెంటనే రోజు వారీగా టీ.పోల్ యాప్ లో అప్లోడ్ చేయాలని అన్నారు. అభ్యర్థులు అన్ని వివరాలతో నామినేషన్ పత్రాలను దాఖలు చేసేలా హెల్ప్ డెస్క్ ద్వారా అవగాహన కల్పించాలని, వారి సందేహాలు నివృత్తి చేయాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి కట్టుబడి, మున్సిపల్ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికలు జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, క్షేత్ర స్థాయిలో ఎన్నికల సిబ్బంది పనితీరును పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ నెల 30వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చని సూచించారు. ఈ ఎన్నికల్లో పోటీ చేయదలచిన అభ్యర్థులు సంబంధిత మున్సిపాలిటీ పరిధిలోని ఏదైనా డివిజన్/వార్డులో ఓటరుగా నమోదై ఉండవచ్చని సూచించారు. అయితే ప్రతిపాదకులు (ప్రపోజర్స్) మాత్రం అదే డివిజన్/వార్డు కు చెందిన ఓటరు అయి ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకొని అన్ని నామినేషన్ స్వీకరణ కేంద్రాలలో ఓటర్ల జాబితాలను అందుబాటులో ఉంచామని, నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలన జరిపేలా అవసరమైన సిబ్బందిని నియమించామని అన్నారు. ఎన్నికల సంఘం నియమ, నిబంధనలను పక్కాగా పాటిస్తూ పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, ఎవరు కూడా ఎలాంటి అపోహలు, సందేహాలకు గురి కావద్దని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, బాన్సువాడ మున్సిపల్ కమిషనర్ శ్రీహరిరాజు తదితరులు ఉన్నారు.

# ఎల్లలు దాటేలా ఏడుపాయల జాతర జరగాలి

● జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




**మెదక్ జనవరి28(సమయం న్యూస్) :** పవిత్ర ఏడుపాయల వరదుర్గా మాత జాతర ఎల్లలు దాటేలా ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గురువారం జిల్లా అదనపు ఎస్పీ మహేందర్, జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, నర్సాపూర్ ఆర్డీవో మైపాల్ రెడ్డి, డీఎస్పీ ప్రసన్నకుమార్, వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. పవిత్ర ఏడుపాయల వనదుర్గా మాత జాతరను ఘనంగా నిర్వహించాలని, జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, పార్కింగ్, విద్యుత్ ,తాగునీరు బార్కెట్స్ లను ఏర్పాటు చేయాలన్నారు. జాతర పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, మరుగుదొడ్లు, చిత్త సేకరణ, బ్లీచింగ్ పౌడర్ , దోమల నివారణకు ఫాగు లాంటివి ఎప్పటికప్పుడు నిర్వహించాలన్నారు. వివిధ సైన్ బోర్డులు, అంబులెన్స్, మందులు, అంటూ వ్యాధులు రాకుండా చర్యలు, కోవిడ్ 19 కు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. రవాణా, బస్సులు, వాహనాలు, గజ ఈతగాళ్లు, అన్ని చోట్ల సీసీ కెమెరాలు, పోలీస్ కంట్రోల్ రూమ్, వివిధ స్టాల్స్, పకడ్బందీగా దర్శనానికి క్యూలైన్ ఏర్పాటు, అగ్ని ప్రమాదాల నివారణకు అగ్నిమాపక యంత్రాలు, స్వయం సహాయక మహిళల ఉత్పత్తుల కోసం ప్రత్యేక స్టాల్స్ లను ఏర్పాటు చేసి భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. జాతరలో ఏ వస్తువులైన ఎక్కువ ధరలకు అమ్మకుండా చర్యలు తీసుకోవాలని, జాతరలో అమ్మే తినుబండారాలలో ఎలాంటి రంగులు కలపకుండా చూడాలని, జాతరలో 18 సంవత్సరాల వయస్సు నిండని వారికి ఎలాంటి మత్తు పదార్థాలు విక్రయించరాదన్నారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో జాతరను ఘనంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అధికారులు క్షేత్రస్థాయిలో ఏడుపాయలకు వెళ్లి శనివారం వరకు జాతరకు సంబంధించి యాక్షన్ ప్లాన్ తయారుచేసి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ల ప్రక్రియలో అప్రమత్తంగా వ్యవహరించాలి

● జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల జనవరి 28,( సమయం న్యూస్,) :** 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా నామినేషన్ల ప్రక్రియలో అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని బెల్లంపల్లిపమున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని మున్సిపల్ కమిషనర్ జె.సంపత్ తో కలిసి సందర్శించి నామినేషన్ల ప్రక్రియ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ఈ నెల 30వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని 34 వార్డులకు సంబంధించి అభ్యర్థుల నుండి నామినేషన్లు స్వీకరించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. అభ్యర్థుల నామినేషన్ పత్రాలను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి నిర్ణీత సమయంలోగా స్వీకరించాలని, 30వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఉన్నవారి నుండి నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, సమయం ముగిసిన తర్వాత వచ్చిన వారి నుండి స్వీకరించడం జరగదని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ కొరకు టేబుళ్లు ఏర్పాటు చేయడం జరిగిందని, 100 మీటర్ల నిబంధన అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ దరఖాస్తులు నింపడం, జతపరచవలసిన పత్రాలు, ఇతర వివరాల కొరకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 31వ తేదీన నామినేషన్లు పరిశీలించి అర్హత గల అభ్యర్థుల జాబితా ప్రకటన, ఫిబ్రవరి 1వ తేదీన నామినేషన్లపై అభ్యంతరాలు, ఫిర్యాదుల స్వీకరణ, 2వ తేదీన అభ్యంతరాలు, ఫిర్యాదుల పరిష్కారం, 3వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ అనంతరం పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా ప్రకటన జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 11వ తేదీన పోలింగ్, 12వ తేదీన రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే), 13వ ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టి గెలుపొందిన అభ్యర్థుల ప్రకటన జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ నం.08736-250501 ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల సంబంధించిన సమాచారం, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన పై ఫిర్యాదుల కొరకు సంప్రదించవచ్చని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో బందోబస్తు పరిశీలించిన: జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

- **నామినేషన్ కేంద్రాల వద్ద 164 BNS (144 ) సెక్షన్ అమల్లో ఉంది.**
- **మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రజల సహకరించాలి.**
- **ముందస్తు ర్యాలీల, మైక్ పర్మిషన్లు తీసుకోవాలి.**



**మద్దూరు మున్సిపల్, జనవరి,28(సమయం న్యూస్) :** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నారాయణపేట జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు. నారాయణపేట, మద్దూర్ మున్సిపల్ నామినేషన్ కేంద్రాలను బుధవారం ఆయన పరిశీలించి భద్రతా ఏర్పా ట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. నామినేషన్ కేంద్రాల వద్ద 164 బి .ఎన్ .ఎస్ దీఛీూ (144) సెక్షన్ అమల్లో ఉందని, 200 మీటర్ల పరిధిలో గుంపులు గుంపులుగా ఎవరు ఉండరాదని స్పష్టం చేశారు. అభ్యర్థితో పాటు ఒకరు లేదా ఇద్దరు ప్రతిపాదకులకే అనుమతి ఉంటుందని తెలిపారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు ర్యాలీలు, వాహనాల మైక్ వినియోగానికి ముందస్తుగా పోలీస్ శాఖ అనుమతి తప్పనిసరి అని సూచించారు. ఎన్నికలు శాంతియుతంగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు పోలీస్ శాఖ పూర్తిగా కట్టుబడి ఉందని, ఇంతకు ముందు గ్రామపంచాయతీ ఎన్నికలు జిల్లాలో ప్రశాంతంగా జరిగాయని అదేవిధంగా మున్సిపల్ ఎన్నికలు కూడా ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని ఎస్పీ కోరారు. ఎస్పీ తో పాటు ఎస్బి ఎస్సై నరేష్, మున్సిపల్ అధికారులు, స్థానిక పోలీసులు ఉన్నారు

# మేడారం జాతర ఏర్పాట్లు అభినందనీయం: భక్తుల హర్షం

- **తక్కువ సమయంలో దర్శనం.**
- **క్యూ లైన్ ఇబ్బందులు లేవు**




**మేడారం జనవరి,28( సమయం న్యూస్) మీడియా సెంటర్, మేడారం:**శ్రీ సమ్మక్క--సారలమ్మ మేడారం మహాజాతర సందర్భంగా ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం చేపట్టిన ఏర్పాట్లపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈసారి మేడారంలో తక్కువ సమయంలో దర్శనం జరుగుతోందని, భారీ రద్దీ ఉన్నప్పటికీ ఎక్కడా తొక్కిసలాటలు జరగకుండా, క్యూ లైన్లోఇబ్బందులు లేకుండా దర్శనం సాఫీగా సాగుతోందని భక్తులు పేర్కొంటున్నారు. క్రమపద్ధతిలో ఏర్పాటు చేసిన క్యూ లైన్లు, పోలీసులు, వాలంటీర్ల నిరంతరం మార్గనిర్దేశం చేయడంతో దర్శనానికి ఎక్కువ సమయం పట్టడం లేదని తెలిపారు. గత జాతరలతో పోలిస్తే ఈసారి ఏర్పాట్లు మరింత మెరుగ్గా ఉన్నాయని, స్వల్ప వ్యవధిలోనే దర్శనం పూర్తవుతోందని భక్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అలాగే, మేడారం చేరే రహదారులు వెడల్పుగా, సౌకర్యంగా ఉండటంతో వాహనాల రాకపోకలు సులభంగా సాగుతున్నాయని, ట్రాఫిక్ సమస్యలు చాలా వరకు తగ్గాయని భక్తులు తెలిపారు. పార్కింగ్ ప్రాంతాల నుంచి గద్దెల వరకు స్పష్టమైన దారి సూచనలు ఏర్పాటు చేయడంతో దారి తప్పే పరిస్థితి లేకుండా ఉందని పేర్కొన్నారు. భారీగా భక్తులు తరలివస్తున్నప్పటికీ వైద్య సేవలు, తాగునీటి సౌకర్యాలు, పరిశుభ్రత, భద్రతా చర్యలు అన్నీ సమర్థవంతంగా అమలవుతున్నాయని భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా వైద్య సిబ్బంది, అంబులెన్సులు అందుబాటులో ఉండటం భక్తులకు భరోసానిస్తోందని తెలిపారు. మొత్తంగా, భక్తుల సౌకర్యాన్ని ప్రధానంగా తీసుకుని ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం చేపట్టిన ఏర్పాట్లు ప్రశంసనీయమని, అధికారుల సమన్వయంతో ఈసారి మేడారం జాతర ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో సాగుతోందని భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

# రైతులకు యాసంగి పంటకు నీళ్లు వదలాలి

● తిమ్మాపూర్ సర్పంచ్ పోసాన్ పల్లి రాజు

● ఇరిగేషన్ డి ఇ ఇ రామావత్ గారకీ వినతి



**సమయం న్యూస్ గజ్వేల్ జనవరి 28 :** రైతులకు యాసంగి పంటలు కెనాల్ ద్వారా నీళు ఇవ్వాలని ఈరోజు జగదేవపూర్ ఇరిగేషన్ డి ఇ ఇ రామావత్ గారికి తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పోసాన్ పల్లి రాజు మాట్లాడుతూ యాసంగి పంటలకు నీళ్లు అందక గత సంవత్సరం పంటలు ఎండిపోయినాయి. ఆ పరిస్థితి మళ్ళీ రాకుండా ముందుగానే కొడకండ్ల నుండి గందమాలకు వెళ్లి కానల్ లో నీళ్లు వదలలని డిమాండ్ చేశారు ప్రభుత్వం ముందు చూపు తోటి రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలి ని కోరారు. కానల్ లో నీళ్లు వదలడం వల్ల తిమ్మాపూర్, అనంతసాగర్ గ్రామాలలో సుమారు 200ఎకరాలకు నీళ్లు అందుతాయని అన్నారు అధికారులు సానుకూలంగా స్పందించి రెండు మూడు రోజులలో నీళ్లు వదులుతామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కొంతం గణేష్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ నుంచి BRSలోకి భారీ చేరిక!

**జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఐజ మున్సిపాలిటీ పరిధిలోని ఐజ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మధు కుమార్ మాస్టర్ గారు మరియు వారి బృందం నేడు భారీ సంఖ్యలో BRS పార్టీలో చేరారు!**

**ఐజ పట్టణ కేంద్రంలో అలంపూర్ శాసనసభ్యులు శ్రీ విజయుడు గారి సమక్షంలోఈ చేరిక జరిగింది**



**అలంపూర్ జనవరి28( సమయ్దం న్యూస్) :** ఈ కార్యక్రమం నకు హాజరైన BRSV రాష్ట్ర నాయకులు మరియు జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్యబిఆర్ఎస్ పార్టీలోకి చేరిన మధు మాస్టర్ గారు మాట్లాడుతూ కాంగ్రెస్‌లో తమకు, బృందానికి గుర్తింపు లభించకపోవడం, ఐజ మున్సిపాలిటీ అభివృద్ధి కోస BRS కే ఏకైక మార్గమని మధు మాస్టర్గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐజ పట్టణ BRS సీనియర్ నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు:

● అదనపు ఎస్పీ (DAR) ఎండి రియాజ్ హూల్ హక్

● జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు



**నారాయణపేట, జనవరి,28(సమయం న్యూస్) :** నారాయణపేట జిల్లా కేంద్రంలో రోడ్డు ప్రమాదాలను నివారించాలనే ముఖ్య లక్ష్యంతో ట్రాఫిక్ నోడల్ అధికారి ఎండి రియాజ్ హూల్ హక్ ఆధ్వర్యంలో బుధవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ప్రమాదాలకు కారణమవుతున్న ఓవర్ స్పీడ్ వాహనాల నియంత్రణకు చర్యలు తీసుకునే దిశగా జిల్లా కేంద్రంలోని పలు ప్రధాన రహదారులు, జంక్షన్లను పరిశీలించారు. ఓవర్ స్పీడ్ వాహనాలను అడ్డుకట్ట వేసేందుకు అవసరమైన ప్రాంతాలను గుర్తించి, అక్కడ స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాల్సిన చోట్లను గుర్తించడం జరిగింది. ఈ వివరాలను జిల్లా ఎస్పీ, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం జరుగుతాది అని అదనపు ఎస్పీ తెలిపారు. అలాగే జిల్లా కేంద్రంలో వాహనాలను ఎక్కడ పడితే అక్కడ పార్క్ చేయడం వల్ల ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుందని, ముఖ్యంగా హోటళ్ల ముందు, వివిధ బ్యాంకుల ముందు, షాపుల సమీపంలో రోడ్లపై వాహనాలు నిలిపివేయడం వల్ల రోడ్డు ప్రమాదాల పెరుగుతున్నట్లు తెలిపారు. సంబంధిత బ్యాంక్ మేనేజర్లకు, హోటల్ యజమానులకు, షాపుల యజమానులకు స్పష్టమైన సూచనలు ఇవ్వడం జరిగింది. ప్రతి వ్యాపార సంస్థ తప్పనిసరిగా సెక్యూరిటీ సిబ్బందిని నియమించి, వాహనాల పార్కింగ్ రోడ్లపై జరగకుండా, కేటాయించిన పార్కింగ్ ప్రదేశాల్లోనే జరిగేలా చూడాలని ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ నియంత్రణ చర్యలు మరింత పటిష్టంగా అమలు చేయడం జరుగుతుందని అదనపు ఎస్పీ స్పష్టం చేశారు. ప్రజలంతా పోలీస్ శాఖకు సహకరించి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలిపారు. అదనపు ఎస్పీ తో పాటు ట్రాఫిక్ ఎస్సై కృష్ణచైతన్య, ఆర్.టి.ఏ =ూ మెంబర్ పోషల్ రాజేష్ ఉన్నారు.

# ఎన్నికల పరిశీలకు జిల్లాకు రాక

● మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ కే హైమావతి.



**సిద్ధిపేట జనవరి 28( సమయం న్యూస్) :** 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలు - 2026 ప్రక్రియలో భాగంగా గురువారం సమీకృత జిల్లా కార్యాలయ సమావేశంలో కలెక్టర్ ఛాంబర్ లో మున్సిపాలిటీ ఎన్నికల సాధారణ పరిశీలకులు అయేషా మస్రత్ ఖాన్ ఐఏఎస్ ను జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కె. హైమావతి మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. జిల్లాలో చేర్యాల, దుబ్బాక, హుస్నాబాద్, గజ్వేల్ మున్సిపల్ ఎన్నికల గూర్చి చర్చించారు.

## మున్సిపల్ ఎన్నికల నామినేషన్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన..డీఎస్పీ నల్లపు లింగయ్య..




**కోస్గి మున్సిపల్, జనవరి,28(సమయం న్యూస్) :** నారాయణపేట జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల సందర్భంగా బుధవారం డీఎస్పీ నల్లపు లింగయ్య మద్దూరు లో 16 వార్డులకు, కోస్గి లో 16 వార్డులకు సంబంధించిన మున్సిపల్ నామినేషన్ కేంద్రాలను సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల నియమావళిని కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. నామినేషన్ కేంద్రాల ప్రజలెవరూ గుంపులు గుంపులుగా ఉండకుండా చూడాలని, పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన బందోబస్తు నిర్వహించాలని ఆదేశించారు. శాంతియుతంగా, స్వేచ్ఛాయుతంగా ఎన్నికలు నిర్వహించేందుకు పోలీస్ శాఖ పూర్తిగా కట్టుబడి ఉందని డీఎస్పీ తెలిపారు. స్థానిక పోలీసులు కోస్గి సీఐ సైదులు, ఎస్సై లు బాలరాజు, విజయ్ కుమార్, పోలీస్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## ఎన్నికల ప్రవర్తనా నియమావళి తక్షణమే అమల్లోకి

● జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**అదిలాబాద్ జనవరి 28( సమయం న్యూస్). :** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 2026 సంవత్సరానికి గాను మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ల 2వ సాధారణ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి తక్షణమే అమల్లోకి వచ్చిందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఐ. రాణి కుముదిని జారీ చేసిన నోటిఫికేషన్‌తో ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైందని చెప్పారు. జనవరి 28 నుండి ఉదయం 10:30 గంటల నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభమై, జనవరి 30 సాయంత్రం 5:00 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. నామినేషన్ల పరిశీలన జనవరి 31న, అప్పీళ్లకు ఫిబ్రవరి 1 వరకు అవకాశం ఉందని, ఉపసంహరణకు ఫిబ్రవరి 3 మధ్యాహ్నం 3:00 గంటల వరకు గడువు విధించామని వివరించారు. పోలింగ్ ఫిబ్రవరి 11న ఉదయం 7:00 నుండి సాయంత్రం 5:00 గంటల వరకు జరుగుతుందని, ఓట్ల లెక్కింపు ఫిబ్రవరి 13న చేపడతామని తెలిపారు. ఎన్నికలను ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ప్రజలు ఎన్నికల నియమాలను కచ్చితంగా పాటించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, డిపిఆర్ఓ ఇ. విష్ణువర్ధన్, మున్సిపల్ కమిషనర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల్లో అలసత్వం తగదు

● డీఆర్‌డీఓ జయదేవ్ ఆర్య.



**రాయపోల్, జనవరి 28:** ఉపాధి హామీ పథకం అమలులో ఎలాంటి అలసత్వం తగదని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి (డీఆర్‌డీఓ) జయదేవ్ ఆర్య స్పష్టం చేశారు. రాయపోల్ మండలంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో బుధవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పలు అంశాలపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ సెక్రటరీలను మందలించారు. మండలంలో కూలీలకు సరిపడా పనులు కల్పించడంలో జాప్యం తగదన్నారు. ఇకపై అలా జరగకూడదని హెచ్చరించారు. ఉపాధి హామీ ద్వారా మంజూరైన పనులను వెంటనే గ్రౌండ్ లెవెల్‌లో ప్రారంభించాలని సూచించారు. ముఖ్యంగా నర్సరీల అభివృద్ధి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు సంబంధించి ఉపాధి హామీ ద్వారా మంజూరైన పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. కూలీలకు వంద రోజుల పని కల్పించే లక్ష్యాన్ని చేరుకునేలా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని, ప్రతి గ్రామంలో పని డిమాండ్ ఉన్నవారికి తప్పనిసరిగా పనులు ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లకు స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు. పనుల పర్యవేక్షణలో నిర్లక్ష్యం వహిస్తే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీఓ శివకుమార్, ఏపీఓ జనార్ధన్, ఏపీఎం యాదగిరి, హౌసింగ్ ఏఈ విద్యాసాగర్‌తో పాటు పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## 2047 నాటికి వికాసిత్ భారత్ లక్ష్య సాధన కు కట్టుబడి ఉంది.

**న్యూఢిల్లీ జనవరి28( సమయ్దం న్యూస్). :** పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త సమావేశాన్ని ఉద్దేశించి గౌరవ భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము గారు ప్రసంగించారు. దేశం 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' స్ఫూర్తితో వేగంగా అభివృద్ధి దిశగా సాగుతోందని ఆమె పేర్కొన్నారు. గత 10--11 సంవత్సరాల్లో దేశం అన్ని రంగాల్లో బలమైన పునాది వేసుకుందని, 2047 నాటికి 'వికసిత్ భారత్' లక్ష్య సాధనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. సామాజిక న్యాయం ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, గత దశాబ్దంలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని అన్నారు. పేదల కోసం పక్కా ఇళ్లు, త్రాగునీటి సరఫరా, ఉజ్జ్వల యోజన, డీబీటీ, ఆయుష్మాన్ భారత్ వంటి పథకాల ద్వారా కోట్లాది మంది లబ్ధి పొందుతున్నారని రాష్ట్రపతి తెలిపారు. ఆరోగ్యం, వ్యవసాయం, పరిశ్రమలు, మౌలిక సదుపాయాల రంగాల్లో దేశం రికార్డు పురోగతి సాధించిందన్నారు. రహదారులు, రైల్వేలు, మెట్రో, వందే భారత్ రైళ్లతో పాటు అంతరిక్ష రంగంలో గగన్యాన్ మిషన్ ద్వారా భారత్ కొత్త ఎత్తులకు చేరుతోందని చెప్పారు. తూర్పు, ఉత్తర తూర్పు భారత అభివృద్ధి, గిరిజన, వెనుకబడిన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. 'రీఫార్మ్--పర్‌ఫార్మ్--ట్రాన్స్‌ఫార్మ్' మంత్రంతో దేశం ముందుకు సాగుతుందని, 'వికసిత్ భారత్' నిర్మాణానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని రాష్ట్రపతి స్పష్టం చేశారు.

## ఎలక్ట్రీషన్ డే మరియు థామస్ అల్వా ఎడిసన్ ఘనగా జయంతి వేడుకలు




**హైదరాబాద్, 28(సమయం న్యూస్) :** తెలంగాణ ప్రయివేటు ఎలక్ట్రికల్ వర్క్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మియాపూర్ చౌరస్తాలోని సుధాకర్ వైర్స్ అండ్ కేబుల్స్ పివిసి సహకారంతో ప్రముఖ శాస్త్రవేత్త థామస్ అల్వా ఎడిసన్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నక్క యాదగిరి మాట్లాడుతూ ఎడిసన్ బల్బును కనిపెట్టిన కారణంగా ప్రయివేటు ఎలక్ట్రికల్ కార్మికులు ఆ బల్బుని వెలిగించే పని చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఐదు లక్షల మంది జీవనం సాగిస్తున్నారని తెలిపారు. వృత్తి పరంగా గుర్తింపు కోసం ఐక్యతను తెలియజేయట కోసం ఈ ఎలక్ట్రిషన్ డేను ప్రతి ఏడాదీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ప్రయివేటు ఎలక్ట్రిషన్లు గుర్తింపు లేక చాలా మంది ఉన్నారని పేర్కొన్నారు. ప్రతి ఎలక్ట్రిషియన్ వైర్ మాన్ తీసుకోవాలని కోరారు. ప్రమాదాలను కూడా అరికట్టవచ్చని తెలిపారు. ఎలక్ట్రీషియన్ దినోత్సవం 1986లో ఆంద్రీ-మేరీ ఆంపియర్ మరణించిన 150 ఏళ్ల తర్వాత, ఫ్రెంచ్ మరియు పోలిష్ ఎలక్ట్రీషియన్ల చొరవతో ఈ దినోత్సవం ప్రారంభమైంది. ఇళ్లలో, పరిశ్రమలలో విద్యుత్ భద్రత మరియు సమర్థవంతమైన నిర్వహణకు కృషి చేసే ఎలక్ట్రీషియన్ల సేవలను గౌరవించడం. జనవరి 27వ తేదీన 1880లో థామస్ అల్వా ఎడిషన్స్ పేటెక్టివ్ హక్కులు పొందిన సందర్భంగా సౌత్ ఇండియా వారి ఆధ్వర్యంలో ఎలక్ట్రిషన్ డే జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే గత పది సంవత్సరాల నుండి జనవరి 27వ తేదీ ఎలక్ట్రిషన్ డే గా జరుపుకోవడం జరుగుతుంది ఎలక్ట్రీషియన్లు వైరింగ్, ఇన్‌స్టాలేషన్, కరెంట్ లీకేజ్, షార్ట్ సర్క్యూట్ మరమ్మతులు వంటి ప్రమాదకరమైన పనులను సురక్షితంగా నిర్వహిస్తారు. ఎలక్ట్రీషియన్ల కృషిని ప్రోత్సహిస్తాయి. ఈ దినోత్సవం ఎలక్ట్రీషియన్ల నైపుణ్యాన్ని మరియు మన దైనందిన జీవితాన్ని వెలుగుమయం చేయడంలో వారి పాత్రను గుర్తుచేస్తుంది. ఎలక్ట్రీషియన్ అనగా వైర్లను, స్విచులను బిగించటం ద్వారా లైట్లు, అవుట్‌లెట్లను సక్రమంగా పనిచేసేలా చేసే ఒక వ్యక్తి. కొంతమంది ఎలక్ట్రీసీయన్లు నిర్మాణంలోపనిచేస్తారు. విద్యుత్ పరికరాలు ఇళ్లు, ఫ్యాక్టరీలు, వ్యాపారాలు భవంతుల్లో విద్యుత్ పరికరాలు, ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న, పవర్, లైటింగ్, కమ్యూనికేషన్ లు కంట్రోల్ సిస్టమ్ లను ఇన్‌స్టాల్ చేయడం, రిపేర్ చేయడం మెయింటైన్ చేయడం కొరకు ఎలక్ట్రీషియన్ లు పనిచేస్తారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేమల బెనర్జీ. తెలంగాణ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జి సి రెడ్డి. శ్రీనివాస్ గౌడ్. రాజ్ మహారాజ్. ఏ. మహేందర్. వి పెద్ద పుల్లారావు. శేర్లింగంపల్లి అధ్యక్షులు ఉదయభాస్కర్. హరీష్ గౌడ్. రాబర్ట్. డానియల్. సాయిలు. కంపెనీ ప్రతినిధులు ఉపేందర్. కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

## గనులు మూసి వేయబడిన ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక చర్యలు

### కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి




**మంచిర్యాల జనవరి 28( సమయం న్యూస్.). :** బొగ్గు గనులు మూసి వేయబడిన ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బొగ్గు గనులు సంబంధిత జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అన్ని బొగ్గు కంపెనీల జనరల్ మేనేజర్లతో మైన్స్ క్లోజింగ్ యాక్టివిటీలపై తీసుకోవలసిన చర్యల గురించి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ గనులు మూసివేసిన తర్వాత సంబంధిత ప్రాంతాలను స్థిరీకరించి సామాజిక అభివృద్ధి చర్యలు చేపట్టాలని తెలిపారు. మైన్స్ క్లోజింగ్ యాక్టివిటీలలో భాగంగా పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేయడం, క్రీడా ప్రాంగణాలు నిర్మించడం, పారిశ్రామిక పార్కులను అభివృద్ధి చేయడం వంటి చర్యలు తీసుకోవాలని, గనుల మూసివేతకు ముందు, తరువాతకు ఆయా ప్రాంతాలకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు, ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో అప్ లోడ్ చేయాలని, మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయాలని సూచించారు. మైనింగ్ చేయడం ద్వారా సంబంధిత ప్రాంతాలలో ప్రకృతి దెబ్బతింటుంది అనే భావనను ప్రజలలో తొలగించాలని, మైనింగ్ ప్రభావిత ప్రాంతాలలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో మూసి వేయబడిన గనుల ప్రాంతంలో హాస్పటల్, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, ఇండస్ట్రియల్ పార్క్ వంటివి ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో మూసివేయబడిన గనుల పరిసర ప్రాంతాల్లో సామాజిక అభివృద్ధి కొరకు 115 కోట్ల రూపాయలు జిల్లాకు కేటాయించడం జరిగిందని, ఈ నిధులు గనులు మూసి వేయబడిన ప్రాంతాలలో వినియోగించి అభివృద్ధి కార్యక్రమాలు అమలు అయ్యేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య, గనులు భూగర్భ శాఖ ఎ.డి. జగన్ మోహన్, సింగరేణి సంస్థ శ్రీరాంపూర్ ఏరియా ఇన్చార్జి జి.ఎం. సిహెచ్. వెంకటేశ్వర్లు, ఎస్టేట్స్ మేనేజర్లు వరలక్ష్మి, సింగరేణి పర్యావరణ విభాగం అడిషనల్ మేనేజర్ హనుమాన్ గౌడ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు




## పాఠశాలల్లో నిర్మాణ పనులను మార్చిలోపు పూర్తి చేయాలి.

● జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.

**నారాయణపేట, జనవరి,28(సమయం న్యూస్) :** జిల్లాలో విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ పాఠశాలల్లో జరుగుతున్న (సివిల్ వర్క్స ) నిర్మాణ పనులను మార్చి లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో విద్యాశాఖ, ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ అధికారులతో పాఠశాలల్లో జరుగుతున్న వివిధ నిర్మాణ పనులపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ...జిల్లాలో విద్యాశాఖలో జరుగుతున్న సివిల్ వర్క్స నిర్మాణ పనుల గురించి ఆయా అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో 11 కేజీబీలలో సమగ్ర శిక్ష నిధుల ద్వారా 2 కోట్లు మంజూరు అయ్యాయని అందులో మూడు కేజీబీవి లలో పనులు పూర్తయ్యాయని అదేవిధంగా జిల్లాలో 11 భవిత సెంటర్లలో మూడు పూర్తి అయ్యాయని, 8 భవిత సెంటర్లలో పనులు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. పీఎం శ్రీ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో పనులను మార్చిలోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ (వర్షపు నీటి నిలువ ఇంకుడు గుంతలు) పనులను ఇంకా ఎందుకు చేపట్టలేదని ఆమె అసహనం వ్యకం చేశారు. రెండు సార్లు టెండర్లు పిలిచినా ఎవరూ రాలేదని టీ.జి.ఈ.డబ్లు ఐ.డి.సి ఈ ఈ తెలిపారు. రాష్ట్ర విద్యాశాఖ ఆదేశానుసారం జిల్లాలో పాఠశాలలో శిథిలావస్థలలో ఉన్న భవనాలను గుర్తించి వాటిని కూల్చివేయాలని కలెక్టర్ ఆదేశించారు. మరుగు దొడ్లు లేని పాఠశాలకు గుర్తించి వాటికి డిఆర్డిఏ కు లెటర్ రాసి పంపాలని మరుగు దొడ్ల నిర్మాణ పనులను ఏంజి ఎన్ఆర్ ఈజిఎస్ పథకం ద్వారా చేయించాలని, జిల్లాలో ఎక్కడ కూడా మరుగు దొడ్లు లేని పాఠశాలలు ఉండరాదని చెప్పారు. పాఠశాలలను సందర్శించి స్థల పరిశీలన చేయాలని ఈ ఈ పి ఆర్ కు సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి ద్వారా పాఠశాలలో చేస్తున్న అభివృద్ధి పనులు పూర్తయ్యాయ ? లేదా అని అడిగి తెలుసుకున్నారు. పనులు ప్రారంభం కాని పాఠశాల వివరాలను విద్యాశాఖకు సమర్పించాలని ఆదేశించారు. ఈ సమీక్షలో కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారి శ్రీనివాస్, టి.జి.ఈ.డబ్లు ఐ.డి.సి ఈఈ రామచందర్,డి ఈ ఈ లు జబ్బార్,విలోక్, కృష్ణ రెడ్డి,ఏ ఈ లు రఘునందన్, జమీల్ లు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ను కలిసి టీ యూ డబ్ల్యూ జే ఐ జేయు నూతన సంవత్సర డైరీ అందదేసిన టీ యూ డబ్ల్యూ జే ఐ జేయు అధ్యక్షులు



**నారాయణపేట, జనవరి,28(సమయం న్యూస్) :** జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ (ఐ ఏ ఎస్) ను టీ యూ డబ్ల్యూ జే ఐ జేయు నూతన సంవత్సర డైరీ అందిస్తున్న టీ యూ డబ్ల్యూ జే ఐ జేయు జిల్లా అధ్యక్షులు కోయిలకొండ నారాయణ రెడ్డి, రఘు గణప, రాజేష్, మహమ్మద్ తకి, శ్రీనివాస్ తదితరులు

## కొడంగల్ కాడ ప్రత్యేక అధికారిని కలిసిన గోక ఫాస్ల్వాద్ గ్రామస్తులు



**దౌల్తాబాద్ మండలం, జనవరి,28(సమయం న్యూస్) :** కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి ని కలిసి గోక ఫాస్ల్వాద్ గ్రామానికి సంబంధించిన పలు సమస్యల పరిష్కారం కోసం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కొడంగల్ కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి సానుకూలంగా స్పందించి త్వరలో మీ గ్రామ పర్యటన చేస్తానని తెలపడం జరిగింది... ఈ కార్యక్రమంలో మండల నాయకులు వెంకట్ రావు, రెడ్డి శ్రీను,బీమ్ రెడ్డి, వీరన్న, చంద్రప్ప. తదితరులు ఉన్నారు.

# నగరంలో మురికి కాల్వల సమస్యలకు శాశ్వత పరిష్కారం

● మంత్రి తుమ్మల



**ఖమ్మం, జనవరి 28 : ( సమయం న్యూస్ ) :** ఖమ్మం నగరంలో మురికి కాల్వల సమస్యలకు శాశ్వత పరిష్కారం కొరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం 21 వ డివిజన్ లో రూ. 545.60 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగామాట్లాడుతూ ఖమ్మం నగరంలో మురికి కాల్వల సమస్యలకు శాశ్వత పరిష్కారం అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణానికి రూ.1250 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించినట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో కేంద్ర ప్రభుత్వ నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణం చేపడతామని మంత్రి తెలిపారు. ఖమ్మం నగరంలో తాగునీటి సమస్య లేకుండా మరో 250 కోట్లతో తాగునీటి పథకం పనులు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. నగరంలో అన్ని మౌళిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధ చర్యలు చెప్పట్టిందని అన్నారు. ఖమ్మం నగరం క్లీన్ అండ్ గ్రీన్ గా ఉండేలా పౌర సహకారంతో అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. నగరం పచ్చదనంతో, పరిశుభ్రంగా ఉండేలా ప్రతిఒక్కరు తమ వంతు బాధ్యత నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తల్లి తండ్రులకు ఆడపిల్ల బాధ్యత కాదు, బలము

● అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె. అవినాష్



**నారాయణపేట, జనవరి,28(సమయం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాలకు అనుగుణంగా బుధవారం నాడు "జాతీయ బాలికా దినోత్సవం" సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నారాయణపేట వారి ఆధ్వర్యంలో నారాయణపేట లోని సఖి సెంటర్ లో అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది, ఈ సదస్సుకు ముఖ్య అతిధి గా అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కే. అవినాష్ హాజరయ్యారు.న్యాయమూర్తి ఇట్టి సదస్సులో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జనవరి 24న దేశం అంతటా "జాతీయ బాలికా దినోత్సవం" జరుపుకుంటున్నాం.బేటీ బచావో - బేటీ పడావో" వంటి ప్రభుత్వ పథకాలు బాలికల రక్షణ, విద్యకు ఎంతగానో తోడ్పడుతున్నాయి. బాలికలు సమాజంలో ఒక ముఖ్యమైన భాగంఆడపిల్లల సాధికారత: "ఆడపిల్ల పుడితే మహాలక్ష్మి వచ్చినట్టే" అంటామని, కానీ సమాజంలో ఇంకా వివక్ష కొనసాగుతూనే ఉందని, లింగ వివక్షత లేని వాతావరణాన్ని సృష్టించడం, బాలికలకు విద్య, ఆరోగ్యం, పోషకాహారం అందించడంపై అవగాహన పెంచడం, వారి హక్కులను కాపాడటం, మరియు బాల్య వివాహాలను అడ్డుకోవడం వంటి అంశాలపై అవగాహన కలిగించారు. ఆడపిల్లలను బాగా చదివించితే వారు వారి కుటుంబాలకు మద్దతుగా నిలబడగలరు, భవిష్యత్తులో నాయకులు, తల్లులు, మరియు సమాజంలో మార్పు తీసుకురావడానికి కీలక పాత్ర పోషిస్తారని, బాలికలకు విద్య, ఆరోగ్యం, మరియు సాధికారతను అందించడం ద్వారా, మనం వారిని స్వతంత్రంగా,ఆత్మవిశ్వాసంతో, మరియు సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడానికి సిద్ధంగా ఉండేలా చేయవచని తెలిపారు.దేశంలోని ఆడపిల్లలు ఎదుర్కొంటున్న అసమానతలపై, ఆడపిల్లల హక్కుల గురించి, బాలికలకు తగిన రక్షణ, ఆరోగ్యకర వాతావరణం కలిగించేందుకు ఎలాంటి చర్యలు అందుబాటులో ఉన్నాయనే విషయాలను తెలియపరచడం జరిగినది. ఇందులో హాజరైన వక్తలు చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 గురించి, బాలికల రక్షణ కోసం ఉపయోగపడే ప్రత్యేక పథకాలు, లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం (పోక్సో చట్టం) సామాజిక రక్షణ బాల కార్మికుల నుంచి పిల్లలను రక్షించడానికి సామాజిక రక్షణ వ్యవస్థలు పలు చట్టాల వాటిపై అవగాహన కల్పించారు అదే విధంగా 15100 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసినచో ఉచిత న్యాయము పొందవచ్చు.ఇట్టి సమావేశానికి న్యాయమూర్తి వెంట కే. సురేష్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్,చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే. లక్ష్మిపతి గౌడ్, డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ రాజేందర్ గౌడ్, సఖి సెంటర్ కోఆర్డినేటర్ క్రాంతి రేఖ, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ కరిష్మా , చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది జి. నరసింహ, డి. నరసింహ, నరసింహ, సఖి సెంటర్ సోషల్ వర్కర్ కవిత, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేదల అసైన్డ్ భూములు కబ్జా చేసిన ఎక్సీరియమ్ పార్క్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి

● సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్



**చేవెళ్ల జనవరి:28. (సమయం న్యూస్) :** ఈరోజు శంకర్పల్లి మండల పరిధిలోని పొద్దుటూరు గ్రామంలో సర్వేనెంబర్ 305,306,334 అసైన్డ్ భూములను సిపిఎం శంకర్ పల్లి మండల కార్యదర్శి బోడ మల్లేష్ ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ పొద్దుటూరు గ్రామానికి చెందిన ఎరుకల మల్లమ్మ, పెంటయ్య రామచంద్రయ్య శ్రీనివాసుల భూములను ఈకో ఎక్సీరియర్యం పార్క్ యాజమాని రాందేవరావ్ లీజు పేరుతో కబ్జా చేశాడని అన్నారు ప్రభుత్వ అసైన్డ్ భూములు కబ్జా చేసిన లీజు తీసుకొని కమర్షియల్ పర్పస్ ఉపయోగించిన రెవెన్యూ అధికారులు పి ఓ టి చట్ట ప్రకారం ఆ భూములను స్వాధీనం చేసుకోవాలి కానీ శంకర్పల్లి ఎమ్మార్వో,ఆర్ఐ తేజ రాందేవ్ రావుకు తొత్తులుగా వ్యవహరించడం సరికాదన్నారు రైతులు తమ భూములు కబ్జా చేశారు అని ఎమ్మార్వోకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని అన్నారు.వెంటనే జిల్లా కలెక్టర్ శంకర్పల్లి ఎమ్మార్వో సురేందర్ గారిని ఆర్ ఐ తేజను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు పేద దళితుల భూములు దాదాపు 20 ఎకరాలు కబ్జా చేసిన రాందేవ్ రావు పై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం శంకర్ పల్లి మండల కార్యదర్శి బోడ మల్లేష్, అశోక్ పాండు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## హిమాయత్ నగర్‌లో బైక్-కారు యాక్సిడెంట్

**చేవెళ్ల జనవరి:28 ( సమయం న్యూస్) :** హైదరాబాద్: మొయినాబాద్ మండల్ హిమాయత్ నగర్ చౌరస్తా లోటస్ టెంపుల్ దగ్గర శనివారం బైక్-కారు యాక్సిడెంట్ జరిగింది. ఈ ప్రమాదంలో బైక్ నడుపుతున్న వ్యక్తికి స్వల్ప గాయాలు తగిలాయి.ప్రమాద సమయంలో బైక్ నడుపుతున్న వ్యక్తిని వెంటనే సమీపంలోని హాస్పిటల్‌కు తరలించారు. పోలీసులు ప్రమాదానికి సంబంధించిన వివరాలు సేకరిస్తున్నారు.

## దేవనూరు గ్రామంలో ఉచిత వైద్య శిబిరానికి ప్రజల విశేష స్పందన

● ఆసుపత్రి సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిసిన సర్పంచ్ రేణుకదేవి కిషన్ రావు




**యాలాల మండలం, జనవరి,28(సమయం న్యూస్) :** 85మందికి చికిత్స.. మరి 25 మందికి మెరుగైన చికిత్స కోసం సొంత వాహనంలో నేడు హైదరాబాద్ తీసుకు వెళుతున్న హాస్పిటల్ సిబంద్ది..ఆస్పత్రి సిబ్బందికి దేవనూర్ సర్పంచ్ రేణుక దేవి కిషన్ రావు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ అవకాశని ప్రజలు స్వదినియోగం చేసుకోవాలి యువ నాయకులు కిరణ్ రావుబాచుపల్లి , హైదరాబాదు మమతా హాస్పిటల్ ఆధ్వర్యంలో దేవనూర్ గ్రామంలో సర్పంచ్ రేణుకా దేవి కిషన్ రావు ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది .ఈ శిబిరంలో స్థానికులు,వృద్ధులు ఆరోగ్య పరీక్షలు,మొకాళ్ళ, కంటి పరీక్షలు మరియు కనీస చికిత్సలు మరియు మందులు ఉచితంగా అందించినట్లు వీక్షకులు, కుటుంబ సభ్యులు ఆనందంగా ఉంది అన్నారు ఈ కార్యక్రమానికి ప్రజలు విపరీతంగా స్పందించారు.శిబిరం స్థలంలో పెద్ద సంఖ్యలో ప్రజలు వచ్చినారు, వైద్యులు, నర్సులు మరియు సిబ్బంది వారు ఆశించిన విధంగా సహాయం అందించారు ముఖ్యంగా కంటి పరీక్షలు రేపు హైదరాబాద్ ఆస్పత్రికి వారి వాహనం 25 మంది చికిత్సలకు తీసుకు వెళుతున్నారు ఎక్కువ మంది ప్రజలు రాగా, వారి ఆరోగ్య సంబంధ అనుమానాలు ఫలప్రదంగా పరిష్కరించబడ్డాయి వివిధ కుటుంబాల వారు మాట్లాడుతూ ..ఇలా ఉచితంగా వైద్య సేవలు అందించడం మాకు నిజంగా చాలా అవసరం. మా పెద్దవాళ్లకు కళ్ళు చూసే అవకాశమైంది,మిన్నగా స్వాగతం చేస్తున్నాం." అని హర్షం వ్యక్తం చేశారు.ఈ సేవ అందించిన ఆసుపత్రి సిబ్బందికి ధన్యవాదాలు.అని పలువురు స్పందించారు.ప్రజల స్పందనలో స్పష్టంగా కనిపించినది ఈ శిబిరం ఆరోగ్య అవగాహనను పెంచి, అవసరమైన వైద్య సేవలను అందించబడిందని అనేక మంది అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బొడ్కా మాధవి మల్లేశం, మాజీ ఎంపీటీసీ గోపాల్, మెట్లి కృష్ణ గ్రామస్తులు పాల్గొన్నారు.

# కొడంగల్ మున్సిపల్ 2వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి ఖరారు

● బీఆర్ఎస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో

● ముఖ్యఅతిథిగా పాల్గొన్న పార్టీ ఇంచార్జ్ గట్టు రాంచంధర్,మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి



**కొడంగల్ మున్సిపల్, జనవరి,28(సమయం న్యూస్) :** కోట్ల అభివృద్ధితో ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దిన నాయకత్వానికి మరో అవకాశం ఇవ్వండికొడంగల్ మున్సిపల్ 2వ వార్డు బీఆర్ఎస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, కొడంగల్ మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ గట్టు రాంచంధర్ రావు సమక్షంలో, 2వ వార్డు పార్టీ అభ్యర్థిగా మాజీ వార్డు కౌన్సిలర్ భార్య మరియు మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ వాణిశ్రీ మధుసూదన్ రావు ను పార్టీ అధిష్టానం ఏకగ్రీవంగా నిర్ణయించింది.గత ఐదు సంవత్సరాల కాలంలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి మార్గదర్శకత్వంలో, కౌన్సిలర్ మధుసూదన్ రావు ఆధ్వర్యంలో 2వ వార్డులో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, సుమారు కోట్ల రూపాయల నిధులతో వార్డును ఆదర్శనీయంగా తీర్చిదిద్దడం జరిగింది.ఈ అభివృద్ధి కార్యక్రమాలలోవార్డు గ్రంథాలయం,వాటర్ ట్యాంక్,కూరగాయల మార్కెట్,కాలనీలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ కమ్ సీసీ రోడ్లు,బీసీ కమ్యూనిటీ హాల్,స్మశాన వాటిక,శివాలయం సమీపంలో షెడ్డు నిర్మాణం,హైదరాబాద్ రోడ్‌కు డైరెక్ట్ కనెక్షన్ సీసీ రోడ్,హైమాస్ట్ లైట్స్ మరియు స్టేడియం,కేజీబీవీ ఇంటర్ కాలేజ్,వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి 50 లక్షల రూపాయల నిధులు వంటి ఎన్నో ప్రజాప్రయోజన పనులు పూర్తి చేయడం జరిగింది.ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్ మధుసూదన్ రావు ,మాజీ పిఏసీఎస్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, భీమ్లు మాజీ మార్కెట్ వైస్ చైర్మన్, మహిపాల్ రెడ్డి, నారాయణ్ రెడ్డి, కోట్ల మహిపాల్ తదితర పార్టీ ముఖ్య నాయకులు పాల్గొని అభ్యర్థికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ---2వ వార్డు అభివృద్ధికి నిబద్ధతతో పనిచేసిన నాయకత్వాన్ని గుర్తించి, మరోసారి వాణిశ్రీ మధుసూదన్ రావు ను ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.


## సాయిపూర్ 10 వార్డు అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన పట్లోళ్ల నర్సింహులు



**తాండూరు మున్సిపల్, జనవరి,28 (సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణం 10వ వార్డ్ సాయిపూర్ నుండి బి.ఆర్.ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా మొదటి సెట్ నామినేషన్ పత్రాలను దాఖలు చేసిన పట్లోళ్ల నర్సింహులు


## భక్తులతో జన సంద్రంగా మారిన జంపన్న వాగు.

● జంపన్న వాగు లో భక్తుల పుణ్య స్నానాలు.



**మేడారం జనవరి 28( సమయం న్యూస్) :** ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతరకు వచ్చే భక్తులు జంపన్న వాగు లో పుణ్య స్నానాలు ఆచరిస్తున్నారు.రెండు సంవత్సరాలకు ఒకసారి మాఘ శుద్ధ పౌర్ణమి రోజున జరిగే మహా జాతరకు వచ్చే భక్తులు జంపన్న వాగులో పుణ్య స్నానాలు ఆచరించడం అనవాయితీ గా వస్తుంది.వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు జంపన్న వాగులో ఇసుకతో వన దేవతల ప్రతిమలు ఏర్పాటు చేసి కొబ్బరి కాయ పసుపు కుంకుమతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.శివ సత్తుల పునకాలతో జంపన్న వాగులో "పదివేల దండలే తల్లి అబ్బిస్సా అంటూ సమ్మక్క తల్లికి పబ్బతి పడుతూ పుణ్య స్నానాల ఆచరించి వన దేవతలకు ఓడి బియ్యం బంగారం సమర్పించి తమ మొక్కలను చెల్లించి తమ కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా ఇంటి ఇలవేల్పుగా ఆరాధిస్తున్నారు.

## జిల్లా ఎన్నికల అధికారితో ఎలక్షన్ అబ్జర్వర్ భేటీ



**నిజామాబాద్, జనవరి 28 ,( సమయం న్యూస్).** మున్సిపల్ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ గా నియమితులైన తెలంగాణ టెక్నాలజికల్ సర్వీసెస్ మేనేజింగ్ డైరెక్టర్ సీహెచ్. సత్యనారాయణ రెడ్డి బుధవారం కలెక్టరేట్ లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠితో భేటీ అయ్యారు. జనరల్ అబ్జర్వర్ కు పూలమొక్క అందించి స్వాగతం పలికిన కలెక్టర్, జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు.చేసిన ఏర్పాట్ల గురించి తెలియజేశారు. ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేలా చర్యలు తీసుకున్నామని అన్నారు.కాగా, మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి జనరల్ అబ్జర్వర్ కు ఫిర్యాదులు, సూచనలు చేయదలచిన వారు సెల్ నెంబర్: 95533 95000 కు ఫోన్ చేయవచ్చని, మెయిల్ ఐ.డీ: mngdirector-tgts@telangana.gov.in ద్వారా కూడా తెలుపవచ్చని ఎన్నికల పరిశీలకులు సత్యనారాయణ రెడ్డి సూచించారు. ఈ భేటీలో నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, మైక్రో అబ్జర్వర్ సునీల్ ఉన్నారు

# ఎర్త్ క్లబ్ ప్రయత్నాలు అభినందనీయం.

- పర్యావరణ సంరక్షణ కోసం ఎర్త్ క్లబ్ పేరిట చిన్నారులు చేస్తున్న ప్రయత్నాలు అభినందనీయం
- జిల్లా రవాణ శాఖధికారిణి భోదిశ్రీ భూపతి



**కోస్గి మండలం, జనవరి,28(సమయం న్యూస్) :** కోస్గి మండలం మీర్జాపూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఎర్త్ క్లబ్ ను ఆమె బుధవారం సందర్శించారు.. యంగ్ ఎర్త్ లీడర్స్ సమన్వయ కర్త వార్ల మల్లేశం ఈ సందర్భంగా పాఠ శాల శాలలోని ఎర్త్ క్లబ్ చేస్తున్న కృషిని, సమాజంలో కల్పిస్తున్న అవగాహనను, నిర్వహిస్తున్న కార్యక్రమాల గూర్చి వివరించారు. పాఠశాల విద్యాశాఖ, హరిత విప్లవమండలి సంయుక్తంగా పాఠశాలలో ఈ కార్యక్రమం కొనసాగిస్తునట్లు చెప్పారు. ఇప్పటివరకు చిన్నారుల చేత 4 లక్షల వరకు విత్తన బంతులు తయారు చేసి అటవీప్రాంతాలలో వెదజల్లడం పట్ల ఆమె ఆశ్చర్యం వక్తం చేశారు..ప్రతి వేడుక పర్యావరణ హితంగా చేసుకుంటున్న విద్యార్థుల ఆచరణను మెచ్చుకున్నారు. వృక్షాభందన్, విత్తన రాఖీలు కాగితపు గాలిపాటాల తయారీ విధానాలు పరిశీలించారు. ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్ లకు బదులుగా విద్యార్థులు తయారు చేసిన వస్త్ర సంచులను తిలకించారు. పాకెట్ల రూపంలో తమ విద్యార్థులు తయారుచేసిన విత్తన బంతులను, ఊరపిచ్చుకల కోసం చేసిన పిచ్చుక గూళ్లను ఈ సందర్భంగా విద్యార్థులు ఆమెకు బహుమతిగా అందించి మురిసిపోయారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జనార్ధనరెడ్డి పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా మసోత్సవం సందర్భంగా డ్రైవర్ లకు కంటి పరీక్షలు

- జిల్లా రవాణా అధికారి మేఘా గాంధీ





**నారాయణపేట, జనవరి,28(సమయం న్యూస్) :** నారాయణపేట జిల్లా రోడ్డు భద్రతా మాసోత్సవం సందర్భంగా భారీ వాహన డ్రైవరులకు కంటి పరీక్షలు నిర్వహించినట్లు జిల్లా రవాణా అధికారి మేఘా గాంధీ తెలిపారు. 2026లో భాగంగా బుధవారం 28వ రోజున భారీ వాహనాల డ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లు, ఆటో డ్రైవర్ల కోసం ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రొఫెసర్ డాక్టర్ పి. రాందాస్, క్యాంప్ ఇన్‌ఛార్జ్ డాక్టర్ సునీల్, డాక్టర్ సాదిక్ మరియు వారి బృందం వచ్చి డ్రైవర్లందరికీ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టిఏ సిబ్బంది జి. మేఘా గాంధీ డిటిఓ, సాయి తేజ రెడ్డి ఏఎంవిఐ, విద్యా సాగర్ ఏఓ, రాజేష్ ఆర్‌టిఏ సభ్యులు, సృజన్, రవి, నరహరి డిబిఏలు మరియు సాధారణ ప్రజలు పాల్గొన్నారు.......

## “షాబాద్ మండల ఉత్తమ ఎమ్మార్వోకు ఘన సన్మానం”



**చేవెళ్ల,జనవరి: 28.(సమయం న్యూస్) :** రంగారెడ్డి జిల్లాలోని షాబాద్ మండలానికి చెందిన ఎమ్మార్వో ఎండి. అన్వర్ ఉత్తమ ఎమ్మార్వోగా అవార్డు పొందిన సందర్భంగా ఆయనను బీసీ సేన నాయకులు కలిసి ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ ఎండి. అన్వర్‌ను ప్రత్యేకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ప్రభుత్వ సేవల్లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, న్యాయసమత్వంతో విధులు నిర్వహించినందుకుగాను ఎండి. అన్వర్‌కు ఈ అవార్డు దక్కడం సంతోషకరమైన విషయం అని నాయకులు పేర్కొన్నారు. ఎమ్మార్వోగా ఆయన అందిస్తున్న సేవలు మండల ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో బీసీ సేన మండల అధ్యక్షులు దయాకర్ చారి, పద్మా రెడ్డి, విట్టలయ్య, అబ్బాస్‌తో పాటు పలువురు బీసీ సంఘ నాయకులు పాల్గొన్నారు. ఉత్తమ సేవలందిస్తూ భవిష్యత్తులో కూడా మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఎండి. అన్వర్‌కు నాయకులు ఆకాంక్షలు తెలిపారు.




**చేవెళ్ల జనవరి:28: (సమయం న్యూస్) :** ఈ రోజు గాంధీ భవన్ లో తెలంగాణ రాష్ట్ర లేబర్ సెల్ చైర్మన్ ఆర్ ప్రకాష్ గౌడ్ గారి చేతుల మీదుగా రంగా రెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్ గారి ఆధ్వర్యంలో రంగా రెడ్డి జిల్లా లేబర్ సెల్ అధ్యకులు ప్రవీణ్ గారి అధ్యక్షతన చేవెళ్ళ నియోజక వర్గం లేబర్ సెల్ ఏ బ్లాక్ అధ్యక్షులు – షాబాద్ మండలం నరేడ్ల గూడ గ్రామ మాజీ సర్పంచ్ ముక్కు రవి కుమార్ ని. శంకర్ పల్లీ మండల లేబర్ సెల్ అధ్యక్షులు – ఉప సర్పంచ్ ఇంద్ర రెడ్డిని చేవెళ్ళ నియోజక వర్గం లేబర్ సెల్ ప్రెసిడెంట్ గా షాబాద్ మండలం సీనియర్ నాయకులు ఏండి వసీం . మొయినాబాద్ మండల లేబర్ సెల్ ప్రెసిడెంట్ గా హరేందెర్ గౌడ్ ని. నవాబ్ పేట మండలం లేబర్ సెల్ ప్రెసిడెంట్ పాండు రంగా రెడ్డి ని నియమించారు. ఈ కార్యక్రమంలో టీ పి సి సి వైస్ ప్రెసిడెంట్ లేబర్ సెల్ ఇంచార్జి జగదీశ్వర్ రావు , వైస్ ఛైర్మన్ నల్ల సంజీవ రెడ్డి , తదితర నాయకులు పాల్గొన్నారు.....

# తాండూరు పుర పోరులో ఫుల్ జోష్

**తాండూరు మున్సిపల్, జనవరి,28(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా తాండూరు పుర పోరులో ఫుల్ జోష్ కనిపించింది. ఎన్నికల నోటికేషన్ లో భాగంగా బుధవారం నుంచే తాండూరు మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ల దాఖల పర్వం ఉత్సహాంగా ప్రారంభమయ్యింది.బుధవారం తొలి రోజు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీల అభ్యర్థులు కౌన్సిలర్ స్థానాల కోసం నామినేషన్లను దాఖలు చేసుకున్నారు. నామినేషన్లు వేసే అభ్యర్థుల కోసం అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకున్నారు. నామినేషన్ల స్వీకరణ కోసం కార్యాలయంలో 12 కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఒక్కో కౌంటర్ వద్ద 3 వార్డులకు సంబంధించి నామినేషన్లను స్వీకరించారు. అదేవిధంగా నామినేషన్లు వేసే అభ్యర్థులకు ఉన్న అపోహలు, అనుమానాలను తీర్చడంతో పాటు నామినేషన్ల పత్రాలను పంపిణీ చేసేందుకు ప్రత్యేక కౌంటర్ ను ఏర్పాటు చేశారు. పోటీ చేసే అభ్యర్థులు పత్రాలను స్వీకరించారు. ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థులు పన్నులు క్లీయర్ ఉండాలని, నో డిప్ సర్టిఫికెట్లు కలిగి ఉండాలని నిబంధనలు ఉండడంతో అధికారులు ఆస్తి పన్నులు, కుళాయి పన్నుల స్వీకరణకు ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశారు. నో డిప్ సర్టిఫికెట్ల మంజూరు కోసం కూడా విభాగం ఏర్పాటు చేశారు. తాండూరు మున్సిపల్ కమీషనర్ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఉదయం నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభమయ్యింది. ఉదయం 10–30గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వివిధ




పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు మొత్తం 11 నామినేషన్లను దాఖలు చేసుకున్నారు.మరోవైపు తాండూరు మున్సిపల్ కార్యాలయంలో ఎన్నికల ఏర్పాట్లను తాండూరు తహసీల్దార్ తారాసింగ్ పరిశీలించారు. అదేవిధంగా తాండూరు డీఎస్పీ నర్సింగ్ యాదయ్య పట్టణ సీఐ సంతోష్ కుమార్, ఎస్ఐ అంబార్యలతో కలిసి ఏర్పాట్లను సమీక్షించారు. కార్యాలయం వద్ద ఎలాంటి హడావుడి లేకుండా ప్రశాంతంగా జరిగేలా చర్యలు చేపట్టారు.

నామినేషన్లు వేసింది వీళ్లే...

వార్డు 1 దనసిరి నాగలక్ష్మి (BRS)
వార్డు 8 తలారి సాయప్ప (INC)
వార్డు 10గ్రా. నర్సింలు (BRS)
వార్డు 14 మ్యాతారి హిందూ సురేష్ (INC)
వార్డు 15 బొబ్బిలి శోభారాణ(BRS)
వార్డు 16 నారశ్రీలత(INC)
వార్డు 20 బిర్కట్ జ్యోతి రఘు (INC)
వార్డు 23 గడ్డల పరిమళ(BRS)
వార్డు 24 పోలీస్ బాలకృష్ణ రెడ్డి (INC)
వార్డు 28 నాగారం మల్లేశం(BRS)
వార్డు 30 మహమ్మద్ సాబియా ఫాతిమా(BRS))

# ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి




**ఖమ్మం, జనవరి 28: ( సమయం న్యూస్ ) :** ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్యశాఖ వివిధ విభాగాల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పి.హెచ్.సి. లలో పని చేసే ప్రతి సిబ్బంది అటెండెన్స్ ను పర్యవేక్షించాలని, అనుమతిలేని సెలవులు, గైర్హాజరుపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఏఎన్సి రిజిస్ట్రేషన్ వంద శాతం జరగాలన్నారు. 4 సార్లు పరీక్షలు జరిగివుండాలని తెలిపారు. ప్రతి వైద్యాధికారి తన పరిధిలోని ఆశా కార్యకర్తలతో రెగ్యులర్ గా సమావేశాలు పెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రయివేటు ఆసుపత్రుల్లో ఆపరేషన్లు ఎక్కువగా జరుగుతున్నాయని, ప్రతి కేసును పరిశీలించి, అవసరంలేని ఆపరేషన్లు నిరోధించాలన్నారు. గర్భిణీ లకు చికిత్స అందించడంలో నిర్లక్ష్యం వహించిన ప్రైవేట్ ఆసుపత్రులపై కూడా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆశా కార్యకర్తలు రెగ్యులర్ గా తమ పరిధిలో ఇంటింటి సర్వే చేస్తూ గర్భిణి మహిళల వంద శాతం ఏ.ఎన్.సి. రిజిస్ట్రేషన్ పూర్తి అయ్యేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల దగ్గర ఉన్న వసతులు ప్రైవేటు ఆసుపత్రులలో లేవని దీనిపై అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో వీలైనంత వరకు సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని, సి సెక్షన్ డెలివరీలను నివారించాలని అన్నారు. ప్రతి సెక్షన్ ఆపరేషన్ పై ఆడిట్ రిపోర్ట్ ఉండాలని అన్నారు. ప్రతి పి.హెచ్.సి. పరిధిలో వంద శాతం పిల్లలకు టీకాలు వేయించాలని, వైద్య అధికారులు టీకాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతి ఆశా కార్యకర్త ఫాలో అప్ చేయాలని అన్నారు. ఎల్ఎంపి రిజిస్టర్స్ రాయాలని కలెక్టర్ అన్నారు. ప్రతి పి.హెచ్.సి. పరిధిలో ఎన్.సి.డి. సర్వే పూర్తి చేసి వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, వైద్య అధికారులు తమ పరిధిలో ఆశా కార్యకర్తలతో చర్చించి సమస్యకు పరిష్కారం చూపాలని అన్నారు. ఎన్.సి.డి. సర్వే నిర్వహణలో ఆశా కార్యకర్తలు, ఏ.ఎన్.ఎం, ఎం.ఎల్.హెచ్.పి. పాత్ర ఎంత ఉండాలో నిర్దేశించుకోవాలని అన్నారు. ఆరోగ్య మహిళకి వైద్యాధికారికి లక్ష్యాలు ఇచ్చి, వాటిని ఆన్లైన్ చేసి, మానిటరింగ్ చేయాలన్నారు. టీబీ నిర్మూలనకు చిత్తశుద్ధితో కృషి చేయాలని, నిర్దేశించిన లక్ష్యం మేరకు అనుమానితులను గుర్తించి వైద్య పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. తెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్ ద్వారా వైద్య పరీక్షల ఫలితాలు త్వరగా అందించేలా చూడాలని అన్నారు. ప్రతి ఆరోగ్య కేంద్రానికి సంబంధించి ఎంత మంది ఓపి, ఎన్ని సాంపుల్ సేకరించింది, ఎన్ని రిపోర్టులు 24 గంటల్లో అందించింది, ఎన్ని తిరస్కరించింది వివరాల నివేదిక ప్రతినెలా సమర్పించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో పరీక్షలు జరిగినప్పుడు ప్రజలకు మనపై నమ్మకం పెరుగుతుందని అన్నారు. ప్రతి పి.హెచ్.సి.కి లక్ష్యాలు కేటాయించి వైద్య పరీక్షల శాంపిల్స్ సేకరించాలని అన్నారు. ఆర్బిఎస్ కె టీమ్ వంద శాతం పిల్లల్ని స్క్రీనింగ్ చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు వెళ్లాలని, ప్రభుత్వ వసతి గృహాలు రెగ్యులర్ గా సందర్శించి, అవసరమైన పిల్లలకు వైద్య సేవలు అందించాలని అన్నారు. సికిల్ సెల్ లక్ష్యం పూర్తి చేయాలని, గుర్తించిన వారికి తగు చికిత్స అందించాలని తెలిపారు. ఎయిడ్స్ పట్ల ప్రజల్లో అవగాహన పెంచాలని తెలిపారు. మధిరలో క్రొత్త బ్లడ్ బ్యాంకు ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు.

కంటి వెలుగు కార్యక్రమంలో ఆపరేషన్ల అవసరం గుర్తించిన వారికి ఆపరేషన్లు చేపట్టాలని అన్నారు. దత్తత నియమాల ప్రకారం పొందేలా చూడాలన్నారు. మూడవ అమ్మాయి పుట్టినచోట వారిని ట్రాక్ చేయాలన్నారు. వేసవికాలంలో హీట్ వేవ్ దృష్ట్యా ఓఆర్ఎస్, ప్రధమ చికిత్స మందులు అన్ని ఆరోగ్య కేంద్రాల్లో తగినంత అందు బాటులో ఉంచాలన్నారు. ప్రజల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రామారావు, అదనపు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. చందు నాయక్, డిప్యూటీ వైద్య ఆరోగ్య అధికారి డా. వేణు మనోహర్, పీవో లు డా. సుబ్బారావు, డా. బిందుశ్రీ, డా. ప్రవీణ, ప్రోగ్రామ్ అధికారులు, వైద్యాధికారులు, సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరిక

- కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**తాండూరు మున్సిపల్, జనవరి,28,(సమయం న్యూస్) :** తాండూరు పట్టణంలో బీజేపీ పార్టీకి షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన జిల్లా అధికార ప్రతినిధి జుంటుపల్లి వెంకట్ పార్టీకి రాజీనామ చేశారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సమక్షంలో జుంటుపల్లి వెంకట్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి జుంటుపల్లి వెంకట్ కు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జుంటుపల్లి వెంకట్ తో పాటు బీజేపీ కార్యకర్తలు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే ధ్యేయంగా పనిచేయాలని సూచించారు. డీసీసీ అధ్యక్షులు ధారాసింగ్, పట్టణ అధ్యక్షులు హాబీబ్ లాల, గాజుల మాధవి, నేతలు, కార్యకర్తలు ఉన్నారు.



# కోస్గిలో బీఆర్ఎస్ మున్సిపల్ కౌన్సిలర్ ఆశావాహులతో సమావేశం

- మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి,ఇన్చార్జి ఇంతియాజ్ ఇసాక్

కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గి పట్టణంలో బుధవారం బీఆర్ఎస్ మున్సిపల్ కౌన్సిలర్ ఆశావాహులతో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, బీఆర్ఎస్ మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జి , రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఇంతియాజ్ ఇసాక్ సమావేశం నిర్వహించారు. మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. పార్టీ టికెట్ ఎవరికీ ఇచ్చినా కలిసికట్టుగా పనిచేసి పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని వారు కోరారు. సమావేశంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రామకృష్ణ, వెంకట నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ రోడ్డుపై స్కూల్ బస్ బోల్తా,



**చేవెళ్ల. జనవరి. 28: (సమయం న్యూస్) :** రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని మృగావాన్ని పార్కు వద్ద హైదరాబాద్ – బీజాపూర్ రహదారిపై ఈ ఘటన చోటు చేసుకుంది. బండ్లగూడ జాగర్ లోని హైదరాబాద్ ఎక్స్లెన్స్ స్కూల్ కు చెందిన బస్సు విద్యార్థులతో హైదరాబాద్ నుంచి మొయినాబాద్ కు బయలుదేరింది .హైదరాబాద్– బీజాపూర్ రహదారిపై వెళ్తుండగా మృగావాన్ని పార్కు వద్ద ముందున్న వాహనాన్ని తప్పించే ప్రయత్నంలో బస్సు ప్రమాదానికి గురైంది ఈ ప్రమాదంలో పలువురు విద్యార్థులు గాయపడ్డారు వారిని ఆసుపత్రికి తరలించారు

# మీరు తప్పుకుంటే మేము రెడీ!

## పాకిస్థాన్‌కు ఐర్లాండ్ సెటైరికల్ అల్టిమేటం

**మా ఓపెనర్‌కు నిద్రలేమి సమస్య.. త్వరగా చెప్పండి**

**పీసీబీ తీరుపై నెట్టింట ఐర్లాండ్ కౌంటర్ వైరల్**



**స్పోర్ట్స్ డెస్క్, జనవరి 28:** వచ్చే టీ20 ప్రపంచకప్‌లో పాకిస్థాన్ పాల్గొనడంపై సందిగ్ధత కొనసాగుతున్న వేళ, ఐర్లాండ్ క్రికెట్ బోర్డు పీసీబీకి గట్టి కౌంటర్ ఇచ్చింది. భద్రతా కారణాలు, ప్రభుత్వ అనుమతుల పేరుతో పాకిస్థాన్ ఇంకా దోబూచులాడుతుండటంతో, ఐర్లాండ్ బోర్డు అత్యంత వ్యంగ్యంగా స్పందించింది. ఒకవేళ పాకిస్థాన్ గనుక ప్రపంచకప్ నుంచి తప్పుకుంటే, ఆ స్థానాన్ని భర్తీ చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామంటూ సోషల్ మీడియాలో చేసిన ప్రకటన ఇప్పుడు క్రీడావర్గాల్లో చర్చనీయాంశమైంది.

### ఫ్లైట్ టికెట్ల టెన్షన్..

పాకిస్థాన్ తమ నిర్ణయాన్ని త్వరగా చెబితే బాగుంటుందని, ఫిబ్రవరి 2న వారు తప్పుకుంటున్నట్లు ప్రకటిస్తే, తాము వెంటనే విమానం ఎక్కడానికి సిద్ధమని ఐర్లాండ్ పేర్కొంది. కానీ, ఆలస్యం చేసి ఫిబ్రవరి 7 నాటికి కొలంబో చేరుకోవాలంటే మాత్రం విమాన ప్రయాణ షెడ్యూల్స్ తమకు ఒక పెద్ద పీడకలలా మారతాయని, సమయానికి చేరుకోవడం తమకు చాలా ముఖ్యమని లాజిస్టికల్ కష్టాలను ఏకరువు పెట్టింది. పాకిస్థాన్ నాన్చుడు ధోరణి వల్ల కలిగే అసౌకర్యాన్ని ఐర్లాండ్ ఇలా సున్నితంగానే ఎండగట్టింది.

### మా ఓపెనర్ నిద్రపోడు..

అన్నింటికంటే ముఖ్యంగా ఈ పోస్ట్‌లో ఐర్లాండ్ జోడించిన మరో అంశం అందరినీ నవ్విస్తోంది. "మా ఓపెనింగ్ బ్యాటర్ ఒక ఇన్‌స్మోమ్నియాక్ (నిద్రలేమితో బాధపడే వ్యక్తి). చివరి నిమిషంలో ప్రయాణాలు, షెడ్యూల్స్ తారుమారైతే అతడి పరిస్థితి ఏంటని" చమత్కరించింది. పాకిస్థాన్‌ను ఇంతకంటే బాగా ఎవరూ అవమానించలేరంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. ఐర్లాండ్ వేసిన ఈ 'హ్యూమరస్' అల్టిమేటంతో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఆత్మరక్షణలో పడింది. మరి ఈ సెటైర్‌తోనైనా పాక్ బోర్డు స్పందిస్తుందో లేదో చూడాలి.

# తమీమ్ రెహమాన్‌కు నాలుగేళ్ల జైలు

## లంక ప్రీమియర్ లీగ్ ఫిక్సింగ్ కేసులో సంచలన తీర్పు

**కొలంబో, జనవరి 28:** లంక ప్రీమియర్ లీగ్ ను కుదిపేసిన మ్యాచ్ ఫిక్సింగ్ కేసులో కొలంబో హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. దంబుల్లా థండర్స్ జట్టు యజమాని, బంగ్లాదేశ్ మూలానికి చెందిన తమీమ్ రెహమాన్‌ను దోషిగా నిర్ధారిస్తూ నాలుగు సంవత్సరాల కఠిన జైలు శిక్ష విధించింది. కేవలం జైలు శిక్షతోనే సరిపెట్టకుండా, ఆయనపై క్రికెట్ కార్యకలాపాల నుంచి ఐదు సంవత్సరాల పాటు నిషేధం, అలాగే 24 మిలియన్ శ్రీలంకన్ రూపాయల భారీ జరిమానాను కూడా విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది. శ్రీలంక క్రీడల అవినీతి నిరోధక చట్టం-2019 కింద ఓ జట్టు యజమాని ఇలా శిక్ష అనుభవించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. విచారణ సమయంలో తమీమ్ రెహమాన్ తన నేరాన్ని అంగీకరించారు. టోర్నమెంట్ సమయంలో తాను బెట్టింగ్ కార్యకలాపాలు నిర్వహించానని, మ్యాచ్ ఫిక్సింగ్ కోసం తమ జట్టులోని ఒక ఆటగాడిని సంప్రదించి చర్చలు జరిపానని కోర్టు ముందు ఒప్పుకున్నారు. సదరు ఆటగాడు అధికారులకు ఫిర్యాదు చేయడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. దీంతో 2024లో కొలంబో విమానాశ్రయం నుంచి దుబాయ్‌కు పారిపోవడానికి ప్రయత్నిస్తుండగా అధికారులు



రెహమాన్‌ను అరెస్టు చేశారు. బెయిల్‌పై బయటకు రాకముందు ఆయన చాలా వారాల పాటు రిమాండ్‌లో ఉన్నారు. ఈ కేసుతో సంబంధం ఉన్న దంబుల్లా జట్టు మేనేజర్, పాకిస్తాన్ పౌరుడు ముజీబ్ ఉర్ రెహమాన్‌పై కూడా కోర్టు అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. కాగా, 2020లో ప్రారంభమైన లంక ప్రీమియర్ లీగ్‌లో ఐదు జట్లు పోటీపడతాయి. ఇప్పటివరకు జరిగిన ఐదు సీజన్లలో జాఫ్నా కింగ్స్ జట్టు నాలుగు సార్లు టైటిల్ గెలిచి ఆధిపత్యం చెలాయిస్తోంది. తాజా తీర్పుతో లీగ్‌లో అవినీతికి పాల్పడే వారికి గట్టి హెచ్చరిక పంపినట్లయింది.





# భారత్ జోరుకు కివీస్ బ్రేక్

## నాలుగో టీ20లో న్యూజిలాండ్ ఘన విజయం

**శివమ్ దూబే పోరాటం వృథా.. 50 పరుగుల తేడాతో ఓటమి**

**సిరీస్ భారత్ వశమైనా.. సత్తా చాటిన బ్లాక్ క్యాప్స్**

**ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో వరుస విజయాలతో దూసుకుపోతున్న టీమిండియాకు న్యూజిలాండ్ ఎట్టకేలకు చెక్ పెట్టింది. విశాఖపట్నంలోని డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి స్టేడియం వేదికగా బుధవారం (జనవరి 28) జరిగిన నాలుగో టీ20 మ్యాచ్‌లో న్యూజిలాండ్ 50 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ విజయంతో కివీస్ జట్టు సిరీస్‌లో తమ బోణీ కొట్టగా, భారత్ ప్రస్తుతం 3-1 ఆధిక్యంలో కొనసాగుతోంది.**

**విశాఖపట్నం:** టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న భారత్‌కు న్యూజిలాండ్ ఓపెనర్లు టిమ్ సీఫెర్ట్, డెవాన్ కాన్వే చుక్కలు చూపించారు. వీరిద్దరూ భారత బౌలర్లపై ఎదురుదాడికి దిగి మొదటి వికెట్‌కు ఏకంగా 100 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. సీఫెర్ట్ కేవలం 36 బంతుల్లోనే 62 పరుగులు (అర్ధ సెంచరీ) చేసి టాప్ స్కోరర్‌గా నిలవగా, కాన్వే 23 బంతుల్లో 44 పరుగులు చేసి ఇన్నింగ్స్‌కు గట్టి పునాది వేశాడు. చివర్లో డారిల్ మిచెల్ (18 బంతుల్లో 39 నాటౌట్) మెరుపులు మెరిపించడంతో న్యూజిలాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 215 పరుగుల భారీ స్కోరు సాధించింది. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్ (2/33), కుల్దీప్ యాదవ్ (2/29) పర్వాలేదనిపించినా, మిగతా బౌలర్లు భారీగా పరుగులు సమర్పించుకున్నారు.

### తడబడిన టీమిండియా టాప్ ఆర్డర్

216 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. ఓపెనర్ అభిషేక్ శర్మ (0) గోల్డెన్ డక్‌గా వెనుతిరగగా, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కూడా తక్కువ స్కోరుకే పెవిలియన్ చేరాడు. సంజు శాంసన్ (24), రింకూ సింగ్ (39) కాసేపు వికెట్ల పతనాన్ని అడ్డుకునే ప్రయత్నం చేసినా, వేగంగా పరుగులు రాబట్టలేకపోయారు. హార్దిక్ పాండ్యా (2) కూడా నిరాశపరచడంతో భారత్ కష్టాల్లో పడింది.

### శివమ్ దూబే మెరుపు ఇన్నింగ్స్

ఒక దశలో భారత్ ఘోర పరాజయం పాలయ్యేలా కనిపించినా, శివమ్ దూబే తనదైన శైలిలో విరుచుకుపడ్డాడు. కేవలం 23 బంతుల్లోనే 65 పరుగులు (7 సిక్సర్లు, 3 ఫోర్లు) చేసి మ్యాచ్‌పై ఆశలు రేపాడు. ముఖ్యంగా 15 బంతుల్లోనే అర్ధ శతకం పూర్తి చేసి స్టేడియాన్ని హోరెత్తించాడు. కానీ, కీలక సమయంలో దూబే రనౌట్ కావడం, ఆ వెంటనే మిగతా వికెట్లు కోల్పోవడంతో భారత్ 18.4 ఓవర్లలో 165 పరుగులకు ఆలౌట్ అయ్యింది. బౌలింగ్‌లో శాంట్నర్ మ్యాజిక్: న్యూజిలాండ్ కెప్టెన్ మిచెల్ శాంట్నర్ బౌలింగ్‌లోనూ అద్భుత ప్రదర్శన చేశాడు. కీలక సమయాల్లో వికెట్లు తీస్తూ 3/26 గణాంకాలతో భారత పతనాన్ని శాసించాడు. జాకబ్ డఫీ, ఇష్ సోధీ చెరో రెండు వికెట్లు తీసి విజయంలో భాగమయ్యారు. సీఫెర్ట్, కాన్వేల 100 పరుగుల ఓపెనింగ్ భాగస్వామ్యం మ్యాచ్ గతిని మార్చేసింది. అలాగే ఛేదనలో దూబే రనౌట్ కావడం భారత్ ఆశలపై నీళ్లు చల్లింది. ప్రస్తుతం భారత్ 3-1 తేడాతో సిరీస్‌లో ఆధిక్యంలో ఉంది. చివరిదైన ఐదో టీ20 మ్యాచ్ శనివారం (జనవరి 31) తిరువనంతపురంలో జరగనుంది.

ఈ ఓటమితో టీమిండియా తన లోపాలను సరిదిద్దుకుని, చివరి మ్యాచ్‌లో విజయం సాధించి సిరీస్‌ను ఘనంగా ముగించాలని భావిస్తోంది. మరోవైపు, ఈ విజయంతో ఆత్మవిశ్వాసం పొందిన న్యూజిలాండ్ చివరి మ్యాచ్‌లోనూ సత్తా చాటాలని చూస్తోంది.

# ఒత్తిడితోనే పిచ్‌ల స్వభావం మారుతోంది

- టీమ్ ఇండియా మాజీ హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ సంచలన వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, జనవరి 28:** టెస్ట్ క్రికెట్ అంటే ఒకప్పుడు ఐదు రోజుల పాటు ఓపికతో సాగే సమరం. కానీ నేడు సీన్ మొత్తం మారిపోయింది. మూడు లేదా నాలుగు రోజుల్లోనే మ్యాచ్‌లు ముగిసిపోతున్నాయి. దీనికి కారణం బ్యాటర్ల టెక్నిక్ లోపం మాత్రమే కాదని, ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ షిప్ (ఔజ) పాయింట్ల విధానమేనని టీమ్ ఇండియా మాజీ హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. డబ్ల్యూటీసీ పాయింట్ల ప్రాధాన్యం పెరగడంతో హోమ్ టీమ్స్‌పై ప్రతి మ్యాచ్ గెలవాలనే ఒత్తిడి విపరీతంగా పెరిగిపోయిందని, అందుకే క్యూరేటర్లు ఫలితం వచ్చేలా, బౌలర్లకు అనుకూలించేలా వికెట్లను తయారు చేస్తున్నారని ఆయన విశ్లేషించారు. పాత రోజుల్లో కేవలం సిరీస్ గెలిస్తే చాలు అనుకునేవారని, కానీ ఇప్పుడు ప్రతి టెస్ట్ మ్యాచ్ ఫలితం పాయింట్ల పట్టికను శాసిస్తోందని ద్రవిడ్ పేర్కొన్నారు. అందుకే ఏ జట్టూ మ్యాచ్ డ్రా కావాలని కోరుకోవడం లేదని, ఫలితం కోసం పిచ్‌లను ఎక్స్‌ట్రీమ్ కండిషన్స్‌లోకి తీసుకెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది కేవలం ఇండియాలోనే జరగడం లేదని, ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలు తమ హోమ్ అడ్వాంటేజ్‌ను వాడుకుంటూ ప్రత్యర్థిని దెబ్బకొట్టడానికి ఇలాంటి పిచ్‌లనే కోరుకుంటున్నాయని స్పష్టం చేశారు. తాను కోచ్‌గా ఉన్న సమయంలో కూడా ఈ పాయింట్ల ఒత్తిడిని చాలాసార్లు అనుభవించానని గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం జరుగుతున్న డబ్ల్యూటీసీ (2025-27) సైకిల్‌లో టీమ్ ఇండియా పరిస్థితి ఆశించినంత మెరుగ్గా లేదు. తాజా పట్టిక ప్రకారం 9 మ్యాచుల్లో 4 విజయాలు, 4 ఓటములతో భారత్ ఆరో స్థానంలో కొనసాగుతోంది. విన్నింగ్ పర్సంటేజ్ కేవలం 48.15 శాతంగానే ఉంది. ఆస్ట్రేలియా అగ్రస్థానంలో ఉండగా, దాయాది పాకిస్థాన్ కూడా భారత్ కంటే మెరుగైన స్థానంలో ఉండటం గమనార్హం. ఇటీవల సొంతగడ్డపై దక్షిణాఫ్రికా చేతిలో 0-2తో వైట్‌వాష్ కావడం భారత్ అవకాశాలను దెబ్బతీసింది. 2027లో జరిగే ఫైనల్ చేరాలంటే భారత్ రాబోయే సిరీస్‌ల్లో ప్రతి మ్యాచ్‌ను అత్యంత భారీ తేడాతో గెలవాల్సి ఉంటుంది. పిచ్‌ల తయారీలో సమతుల్యత పాటిస్తూ, బ్యాటింగ్ వైఫల్యాలను సరిదిద్దుకుంటేనే టీమ్ ఇండియా తన ఫైనల్ ఆశలను సజీవంగా ఉంచుకోగలదు.

# భారత్‌తో ఆడుతారా? రూ. 348 కోట్లు కడుతారా?

- పాకిస్థాన్‌కు బ్రాడ్‌కాస్టర్ల వార్నింగ్
- మ్యాచ్ బహిష్కరిస్తే పీసీబీకి భారీ షాక్
- శుక్రవారం లేదా సోమవారం పాక్ తుది నిర్ణయం

**స్పోర్ట్స్ డెస్క్, జనవరి 28:** ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో పాల్గొనే విషయంలో దాయాది పాకిస్థాన్ ఆడుతున్న నాటకాలకు బ్రాడ్‌కాస్టర్లు చెక్ పెట్టేలా కనిపిస్తున్నారు. భారత్‌తో మ్యాచ్‌ను బహిష్కరిస్తామంటూ ఐసీసీని బ్లాక్‌మెయిల్ చేస్తున్న పాక్ బోర్డుకు, రూ. 348 కోట్ల భారీ జరిమానా గండం పొంచి ఉంది. ఇప్పటికే ప్రపంచకప్ ఆడకుండా బంగ్లాదేశ్‌ను ఉసిగొల్పి, తీరా సమయానికి చేతులెత్తేసి ఆ జట్టును పాకిస్థాన్ నట్టేట ముంచింది. ఇప్పుడు భారత్‌తో మ్యాచ్ ఆడకపోతే పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (ప్రజదీ) సర్వనాశనం కావడం ఖాయమని అంతర్జాతీయ మీడియా కోడై కూస్తోంది.

### ఆర్థికంగా కోలుకోలేని దెబ్బ..

ప్రపంచ క్రికెట్‌లో అత్యంత క్రేజ్ ఉన్న భారత్-పాక్ మ్యాచ్ ద్వారా బ్రాడ్‌కాస్టర్లు, స్పాన్సర్లు వందల కోట్లు ఆర్జిస్తారు. అడ్వర్టైజింగ్ కంపెనీలు ఇప్పటికే భారీ ఒప్పందాలు చేసుకున్నాయి. ఒకవేళ ఈ మ్యాచ్‌ను పాక్ బహిష్కరిస్తే, వాణిజ్య ఒప్పందాల ప్రకారం దాదాపు 38 మిలియన్ డాలర్లు (సుమారు రూ. 348 కోట్లు) నష్టపరిహారంగా చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరికలు జారీ అవుతున్నాయి. ఈ మొత్తాన్ని ఐసీసీ నుంచి పాకిస్థాన్‌కు రావాల్సిన వాటాలో కోత విధించి లేదా చట్టపరమైన చర్యల ద్వారా వసూలు చేసే అవకాశముంది. ఇప్పటికే తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్న పీసీబీకి ఇది కోలుకోలేని దెబ్బ అవుతుంది. కాబట్టి పాకిస్థాన్ ఆడుతుందా? లేదా రూ. 348 కోట్లు కడుతుందా? అన్నది తేలాల్సి ఉంది.

మరోవైపు, పాకిస్థాన్ క్రికెట్ బోర్డు చైర్మన్ మోహసిన్ నఖ్వీ ఈ విషయంపై స్పష్టత ఇచ్చారు. టోర్నీలో పాల్గొనడంపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని, పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌తో సమావేశమయ్యానని తెలిపారు. ఐసీసీలో చోటుచేసుకున్న పరిణామాలను ప్రధానికి వివరించానని, అన్ని అవకాశాలను పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని ప్రధాని ఆదేశించినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు తుది నిర్ణయాన్ని జనవరి 30 (శుక్రవారం) లేదా ఫిబ్రవరి 2 (సోమవారం)న అధికారికంగా వెల్లడిస్తామని నఖ్వీ ట్వీట్ చేశారు.

# పెళ్లి చూపుల నుంచి నేటి వరకు




## ఒత్తిడి తట్టుకుంటూనే ఉన్నా: తరుణ్ భాస్కర్

తెలుగు సినీ పరిశ్రమలో వైవిధ్యమైన సినిమాలతో అలరిస్తున్నవారిలో తరుణ్ భాస్కర్ ఒకరు. తన ప్రత్యేక కథా శైలి, వినూత్న ప్రయత్నాలతో ఆయనను 'స్టోరీ మేకర్'గా గుర్తిస్తారు. తాజాగా ఆయన దర్శకత్వంలో రూపొందిన 'ఓం శాంతి శాంతి శాంతిః' జనవరి 30న థియేటర్లలో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా తరుణ్ భాస్కర్ మీడియాతో తన ప్రయాణాన్ని పంచుకున్నారు. తరుణ్ తన కెరీర్ మొదటి సినిమాగా వచ్చిన 'పెళ్లి చూపులు' విజయాన్ని గుర్తు చేసుకుంటూ, 'ఆ విజయం నా కోసం ఎక్కువ ఒత్తిడిని తెచ్చింది' అని చెప్పారు. ఆ సమయంలో ఆయనకు ఎదురైన భయాలు, ఆందోళనలు, విజయంతో పాటు వచ్చిన బాధ్యతలన్నీ మామూలు అనుభవం కాదని అన్నారు. సినిమా రిలీజ్ సమయంలో హార్ట్ ఎటాక్ వచ్చినంత పనైందని స్పష్టం చేశాడు. విజయాన్ని సులభంగా స్వీకరించడం, అపజయాన్ని అధిగమించడం నిజమైన విద్య అని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సినిమాలో హీరోయిన్‌గా ఈషా రెబ్బ నటించగా, యూత్ ఫుల్ ఎలిమెంట్స్, హ్యూమర్, సెంటిమెంట్ అన్నీ తగినంత మేళవించ బడ్డాయని తెలిసింది. తరుణ్ తన ప్రత్యేకమైన శైలిలో కథను రాసి, ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నారని నిర్మాతలు తెలిపారు. కేవలం దర్శకుడిగా కాకుండా, నటుడిగా కూడా తన మార్క్ సినిమాలను కొనసాగిస్తూ, ప్రతి సినిమాతో లోకల్ కల్చర్ ను విశేషంగా ప్రతిబింబించాలను కుంటున్నారని ఆయన చెప్పినారు. తరుణ్ భాస్కర్ ఈ ప్రయాణంలో ఒక బలమైన పాఠాన్ని అందించారు. విజయం వచ్చినా, విఫలం అయినా, దానిని తట్టుకోవడమే నిజమైన గెలుపు. 'పెళ్లి చూపులు' నాటి ఆందోళనల నుండి నేడు 'ఓం శాంతి శాంతి శాంతిః' వరకు ఆయన నిరంతర కృషి, క్రియేటివిటీ, ధైర్యం యువ దర్శకులకు మార్గదర్శకం. జనవరి 30న విడుదలయ్యే ఈ సినిమా కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.



# అక్కకు తమ్ముడు రామ్‌చరణ్ గిఫ్ట్

మెగాస్టార్ చిరంజీవి కెరీర్‌లో మరో మైలురాయిగా నిలిచిన చిత్రం 'మన శంకర వరప్రసాద్ గారు'. సంక్రాంతి కానుకగా విడుదలైన ఈ సినిమా రీజినల్ ఇండస్ట్రీలో హిట్‌గా నిలిచి, బాక్సాఫీస్ వద్ద వసూళ్ల ప్రభంజనం సృష్టించింది. చాలా కాలం తర్వాత చిరంజీవిని ఫుల్ ఫామ్‌లో చూసిన అభిమానులు ఈ సినిమాను పండగలా సెలబ్రేట్ చేశారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను సుస్మిత కొణిదెల, సాహు గారపాటి నిర్మించగా, ప్రతి వర్గం ప్రేక్షకులను ఆకట్టుకుంది. అయితే ఈ చిత్రాన్ని అంత అద్భుతంగా నిర్మించినందుకు రామ్ చరణ్.. తన సోదరి సుస్మితకి క్యూట్ గిఫ్ట్ ఇచ్చారు.సుస్మిత కొణిదెల రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. నాన్నకి చాలా మంచి గిఫ్ట్ ఇచ్చావు.సినిమా చాలా అద్భుతంగా వచ్చింది.ఇప్పుడు నీకు దిష్టి తగులుతుంది కాబట్టి ఇది వేసుకో అని రామ్ చరణ్ తన అక్కకి ఈవిల్ ఐ బ్రేస్‌లెట్‌ని గిఫ్ట్‌గా ఇచ్చాడని రామ్ చరణ్ సోదరి సుస్మిత తెలియజేశారు. తమ్ముడు చూపించిన ప్రేమపై మెగా డాటర్ ఫుల్ ఖుష్ అయింది. ఆమె చేసిన కామెంట్స్ కూడా ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి.






# సెట్‌లో మమ్ముట్టికి సన్మానం

మలయాళ మెగాస్టార్ మమ్ముట్టికి కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ పురస్కారాన్ని ప్రకటించిన సంగతి తెలిసిందే. దాదాపు 40 ఏండ్లుగా సినిమా రంగంలో అతడు అందిస్తున్న సేవలకు గాను ఈ అవార్డును కేందప్రభుత్వం ప్రకటించింది. అయితే ఈ శుభసందర్భంగా ప్రస్తుతం ఆయన నటిస్తున్న 'పాదయాత్ర' సినిమా షూటింగ్ సెట్స్‌లో చిత్ర బృందం మమ్ముట్టిని ఘనంగా సన్మానించింది. భారత ప్రభుత్వం 2026 గణతంత్ర దినోత్సవం సందర్భంగా దేశంలోనే మూడవ అత్యున్నత పౌర పురస్కారమైన పద్మభూషణ్‌ను ఆయనకు ప్రకటించడంతో సెట్స్‌లో పండుగ వాతావరణం నెలకొంది. లెజెండరీ దర్శకుడు అదూర్ గోపాలకృష్ణన్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం సెట్స్‌లో యూనిట్ సభ్యులందరూ కలిసి మమ్ముట్టిని సత్కరించి తమ సంతోషాన్ని పంచుకున్నారు. దాదాపు 32 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత మమ్ముట్టి మరియు అదూర్ గోపాలకృష్ణన్ కాంబినేషన్‌లో సినిమా వస్తుండటం, అదే సమయంలో ఈ గౌరవం దక్కడం విశేషం. గతంలో 1998లో పద్మశ్రీ, 2022లో కేరళ ప్రభ పురస్కారాలు అందుకున్న మమ్ముట్టి ఇప్పుడు పద్మభూషణ్ గ్రహీతగా నిలిచారు.



# ఓంశాంతి మూవీకి కపుల్స్‌కు ఆఫర్

తరుణ్ భాస్కర్, ఈషా రెబ్బా జంటగా నటించిన చిత్రం 'ఓం శాంతి శాంతి శాంతిః' సినిమా శుక్రవారం విడుదల కానుంది. గురువారం ప్రదర్శించనున్న పెయిడ్ ప్రీమియర్స్ టికెట్లపై చిత్ర బృందం.. కపుల్స్‌కు ఆఫర్ ప్రకటించింది. ఒక టికెట్ కొంటే మరొటి ఉచితంగా పొందచ్చని తెలిపింది. ప్రస్తుతానికి.. ఆంధ్రప్రదేశ్‌లో ప్రీమియర్స్ ప్రదర్శించనున్న థియేటర్ల జాబితాను వెల్లడించింది. ఆ వివరాలివీ.. మరోవైపు, తక్కువ ధరకే తమ సినిమాని చూడొచ్చంటూ రెగ్యులర్ షో టికెట్లపై చిత్ర బృందం ఇప్పటికే ఆఫర్ ప్రకటించింది. సింగిల్ స్క్రీన్స్‌లో రూ.99? జీఎస్టీ; మల్టీప్లెక్స్‌ల్లో రూ.150 జీఎస్టీ. అహంకారం కగిలిన భర్తకు భార్య ఎలా బుద్ధి చెప్పిందన్న కథాంశంతో దర్శకుడు ఏఆర్ సజీవ్ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. 'పెళ్లిచూపులు', 'ఈ నగరానికి ఏమైంది' తదితర చిత్రాలతో దర్శకుడిగా సత్తా చాటిన తరుణ్ భాస్కర్ హీరోగా నటించిన తొలి సినిమా ఇది.

# సుహాస్ మూవీ హే భగవాన్



'కలర్ ఫోటో', 'రైటర్ పద్మభూషణ్' వంటి సినిమాలతో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సుహాస్, ఇప్పుడు 'హే భగవాన్'తో మరోసారి నవ్వించడానికి సిద్ధమయ్యారు. గోపి అచంట దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి 'రైటర్ పద్మభూషణ్' ఫేమ్ షణ్ముఖ ప్రశాంత్ కథను అందించగా, వివేక్ సాగర్ సంగీతాన్ని సమకూర్చారు. వెన్నెల కిషోర్, సుదర్శన్, అన్నపూర్ణమ్మ వంటి ప్రముఖ తారాగణం కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే పూర్తయ్యింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతుండగా, త్రిశూల్ విజనరీ స్టూడియోస్ బ్యానర్‌పై బి. నరేంద్ర రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తండ్రీకొడుకుల మధ్య ఉండే ఎమోషన్‌తో పాటు ఆద్యంతం వినోదాన్ని పంచే ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 20న విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఈ సందర్భంగా మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేసింది. ఒక రహస్యమైన 'ఫ్యామిలీ బిజినెస్' చుట్టూ తిరిగే ఈ కథలో ఆ వ్యాపారం ఏంటో ఎవరికీ చెప్పకూడదనే ఆసక్తికర నిబంధనతో సాగే తండ్రీకొడుకుల ప్రయాణం హిలేరియస్‌గా ఉండబోతోందని టీజర్ చూస్తే అర్థమవుతోంది. 'అంబాజీపేట మ్యారేజీ బ్యాండు' తర్వాత సుహాస్ మరియు శివాని నాగరం ఈ చిత్రంతో మరోసారి జంటగా నటిస్తున్నారు. ఎలాగైనా నాన్న బిజినెస్‌ను తాను టేకప్ చేయాలని తాపత్రయ పడే పాత్రలో సుహాస్ నవ్వులు పూయిస్తున్నారు. 'ఎంతో మంది ఇళ్లలో దీపాలు వెలిగించాడండీ..' అనే డైలాగులతో పాటు శివాని నాగరం జోక్స్ ఆకట్టుకుంటున్నాయి.

# బోర్డర్-3ని అనౌన్స్ చేసిన టీ సీరిస్

సన్నీ డియోల్ ప్రధాన పాత్రలో నటించిన 'బోర్డర్ 2' బాక్సాఫీస్ వద్ద రికార్డు వసూళ్లతో దూసుకుపోతున్న విషయం తెలిసిందే. రిపబ్లిక్ డే కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం కేవలం ఐదు రోజుల్లోనే రూ.200 కోట్ల మార్కును అందుకుంది. అయితే ఈ సినిమా సాధించిన భారీ విజయాన్ని పురస్కరించుకుని తాజాగా చిత్ర నిర్మాతలు 'బోర్డర్ 3' గురించి అధికారిక ప్రకటన చేశారు. టీ-సిరీస్ అధినేత భూషణ్ కుమార్ మరియు జేపీ ఫిల్మ్స్ నుంచి నిధి దత్తా కలిసి ఈ ఐకానిక్ ఫ్రాంచైజీని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు చేతులు కలిపారు. ప్రస్తుతం థియేటర్లలో సన్నీడియోల్, వరుణ్ ధావన్, దిల్జిత్ దోసాంజ్ వంటి స్టార్లతో అలరిస్తున్న 'బోర్డర్ 2' ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే రూ.200 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లను సాధించి బ్లాక్ బస్టర్ దిశగా దూసుకుపోతోంది. ఈ ఓపెనింగ్ వీకెండ్ సక్సెస్ ఇచ్చిన ధీమాతోనే 'బోర్డర్ 3' ప్రాజెక్టును పట్టాలెక్కించడానికి నిర్మాతలు సిద్ధమయ్యారు. ఈ మూడవ భాగంలో కూడా సన్నీ డియోల్ ప్రధాన ఆకర్షణగా నిలవనున్నారని సమాచారం ఉండగా.. మిగిలిన నటీనటులు మరియు సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని మేకర్స్ తెలిపారు. దాదాపు ముప్పై ఏళ్ల తర్వాత మళ్లీ అదే దేశభక్తిని వెండితెరపై ఆవిష్కరించి, ప్రేక్షకుల నుంచి అద్భుతమైన ఆదరణ పొందుతున్నామని, అందుకే ఈ స్ఫూర్తిదాయక ప్రయాణాన్ని 'బోర్డర్ 3'తో కొనసాగిస్తున్నామని నిర్మాతలు సగర్వంగా ప్రకటించారు.




Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. 98660 19778, 89789 60131